# TAM పత్రిక

ప్రత్యేక వార్షిక సంచిక 2017



# దసరా & దీపావళి

## శుభాకాంక్షలతో



### కథలు


అలాంటి అమ్మాయి 14

స్వర్గం 24

వివాహేతరం 55


### వేడుకలు


క్రిస్మస్ 21

సంక్రాంతి 33

ఉగాది 49

వినాయక చవితి 61


## మేరీలాండ్ తెలుగు సంఘం పత్రిక

# ADVISORY BOARD



**Dr. Yadla Hema Prasad**



**Dr. Narisetti Innaiah**



**Mr. J Subbarayudu**



**Smt. Rajashree Pakala**



**Mr. Meer Abdullah**

ఎల్లప్పుడూ విలువైన సలహాలు ఇస్తూ, అన్ని రకాలుగా సహాయం అందించే మా సలహా మండలి సభ్యులు శ్రీ యడ్ల హేమ ప్రసాద్ గారికి, శ్రీ నరిసెట్టి ఇన్నయ్య గారికి, శ్రీ జక్కంపూడి సుబ్బారాయుడు గారికి, శ్రీమతి రాజశ్రీ గారికి, శ్రీ మీర్ అబ్దుల్ల గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

# FOUNDERS



**Srinivas Kukatla**
**Founder**




**Srini Samineni**
**Co-Founder**



**Venkat Yarram**
**Co-Founder**



**Suresh Geda**
**Co-Founder**

శ్రీనివాస్ కూకట్ల, శ్రీనివాస్ సామినేని, వెంకట్ యర్రం, సురేష్ గెడ...ఈ నలుగురు TAM కు నాలుగు స్థంబాలై మేరీలాండ్ లోని తెలుగు వారందరినీ ఒక్క తాటి పైకి తెచ్చే కార్య సాధనలో విజయవంతమయ్యారు. వీరి కృషికి ఫలితంగా ఆగస్టు 15, 2015 న TAM ఆవిర్భవించింది. మేరీలాండ్ లోని తెలుగు వారందరికీ సుపరిచితులైన వీరి స్నేహభావమే ఎన్నో కుటుంబాలను TAM సభ్యులుగా చేసింది. పదవులతో సంబంధం లేకుండా మేరీలాండ్ లోని తెలుగు వారి మధ్య సత్సంబంధాలు ఉండే విధంగా వీరు ఎల్లప్పుడూ పాటు పడతారు.

# BOARD OF DIRECTORS


Raj Yaramala - Chairman


Kalyani - Secretary


Suma Donga


Jgadish Ganapathinedi


Anuradha Oruganti


Venkat Naraharisetty


Rakesh Madhav


Srini Samineni

# EXECUTIVE COMMITTEE


Suresh Geda
President


Subbu Sista -
Previous President


Naga Prasad Ganapaneni
Vice President


Murali Batchu
General Secretary


Venkat Kukatla
Jt. Secretary


Nagaraju Krishna
Treasurer


Kiran Velivelli
Jt. Treasurer

# TAM పత్రిక

ప్రత్యేక సంచిక - 2017

ప్రధాన సంపాదకులు
Editor in Chief
రాజశేఖర్ చెరుకూరి

నిర్వాహక సంపాదకులు
శ్రీనివాసరావు దామా

The opinions expressed in TAM Patrika belong to the individual authors & do not necessarily reflect those of TAM or The Editorial Board.

TAM Patrika
Telugu Association of Maryland
Phone: 410-562-1874
tampatrika@tamaryland.org

## ... విషయ సూచిక ...

| | |
|---|---|
| అధ్యక్షుని సందేశం | 5 |
| సంపాదకీయం | 6 |
| TAM దసరా దీపావళి | 8 |
| అలాంటి అమ్మాయి (కథ) | 14 |
| క్రిస్మస్ వేడుకలు | 21 |
| స్వర్గం (కథ) | 24 |
| నల్లధనం తెల్లబోయిందా (కవిత) | 32 |
| సంక్రాంతి వేడుకలు | 33 |
| మహిళా దినోత్సవం | 38 |
| బహుమస్తు బహమాస్ (యాత్ర) | 41 |
| దీన జన సేవ | 46 |
| ఉగాది వేడుకలు | 49 |
| వివాహేతరం (కథ) | 55 |
| అమ్మ (కవిత) | 60 |
| దండాలయ్యా ఉండ్రాళ్ళయ్యా | 61 |
| TAM వేసవి సందడి | 65 |
| TAM వంటిల్లు | 69 |
| Crossword | 71 |



# అధ్యక్షుని సందేశం

పచ్చటి పొలాలు... దండిగా పండే వరి... చక్కటి తోటలు.. చేపల చెరువులు... అన్నింటికీ మించి ఆత్మీయుల అంతులేని అభిమానం... ఇదీ కళ్ళు మూసుకుంటే నాకు కనిపించే మా గోదావరి. మరి అలాంటి కోనసీమను, తెలుగింటిని వదిలి అమెరికా లాంటి దూరదేశానికి రావల్సి వస్తుందని పదమూడేళ్ళ క్రితం కల్లో కూడా అనుకోలేదు. కాల మహిమో కంప్యూటర్ చలవో సగటు తెలుగు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లలా నేను కూడా అమెరికా వచ్చాను. డబ్బుకి ఈ దేశంలో కరువు లేకపోయినా...డబ్బుని మించినవెన్నో కోల్పోయిన భావన మొదట్లో కలిగేది. మనుషులందరూ మీటలు నొక్కే యంత్రాల్లా కనపడేవారు. దీని నుండి బయటపడే మార్గం ఏమిటా అని ఆలోచిస్తే చుట్టూ ఉన్న తోటి తెలుగు వారే సమాధానంగా కనపడ్డారు. తెలుగు నేలని వదిలానే కానీ...తెలుగుదనాన్ని కాదు కదా అని మనసుకి స్ఫురించింది. మందితో మమేకమైతే కోల్పోయినవన్ని తిరిగి వస్తాయి అనిపించింది. అనుకున్నదే తడవుగా స్నేహితులతో కలిసి చిన్న చిన్న సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం...తెలుగు సంస్థల్లో సభ్యుడిగా చేరి తెలుగు వారితో కలిసి నడవడం చాలా ఆనందాన్నిచ్చాయి.

తెలుగుదనంతో పాటు తెలుగు వారు ఎప్పుడూ కోరుకునేది తెలుగింటి కమ్మటి భోజనం. అమ్మ చేతి వంటను మరిపించలేక పోయినా సాధ్యమైనంత వరకు నేను పని చేసిన సంస్థల్లోని కార్యక్రమాల్లో తెలుగు వారి రుచులైన పూతరేకులు, ఉలవచారు నుండి రాగి సంకటి, కొత్త మామిడికాయ పచ్చడి వరకు అవసరమైతే భారత దేశం నుంచి ఎన్నో ప్రయాసలకోర్చి తెప్పించిన సందర్భాలు కోకొల్లలు. మంచి భోజనం ద్వారా వచ్చే ఆశీర్వాదం మరియు మంచి పనుల చేత కలిగే ఆశీస్సులకు మించిన అదృష్టం కంటే ఇంకేమీ గొప్పవి కావని నా ప్రగాఢ విశ్వాసం.

ఎన్ని సంస్థల్లో పని చేసినా మేరీలాండ్ తెలుగు సంఘం (TAM) లో పనిచేసే అవకాశం కలగడం ఒక మరిచిపోలేని అనుభూతి. దీని స్థాపనలో కూడా నేను భాగస్వామినవ్వడం నా అదృష్టం. కుల మతాలకు, ప్రాంతీయవాదాలకు అతీతంగా, సేవా భావం మెండుగా కలిగిన సభ్యులతో నిండిన TAM సంస్థలో ఎన్నో పదవుల్లో పని చేసి 2017-18 కి గాను అధ్యక్షుడిగా ఎన్నికవడం ఎంతో గర్వంగా ఉంది. అంతే కాదు..ఇది మరింత బాధ్యతను పెంచింది. గొప్ప స్నేహితులను, అభిమానాన్ని, ప్రేమను, గౌరవాన్ని ఇచ్చి, కన్న వారికి, ఊరికీ దూరంగా ఉన్నానన్న భావన తొలగిస్తూ స్వంత కుటుంబాన్ని మరపించే TAM అభివృద్ధికి సహాయపడుతూ, మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనడానికి విశేష కృషి చేస్తానని, తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలకు గౌరవాన్ని తీసుకొచ్చే పనులు చేస్తానని...ఈ సందర్భంగా మాట ఇస్తున్నాను. అలాగే తెలుగు సంఘాలంటే చిన్న చూపు చూసే కొందరి అభిప్రాయాలు మార్చే దిశగా సంస్థని ముందుకు తీసుకెళతానని వాగ్దానం చేస్తున్నాను.



ఇట్లు..మీ..

సురేష్ గెడ

## సంపాదకీయం

# దేముడువాడు ఉన్నాడా



అసలు దేవుడు ఉన్నాడా? మానవుడు పుట్టిన దగ్గరి నుండి ఉద్భవించిన ప్రశ్నల్లో కల్లా అత్యంత ప్రాచీనమైన ప్రశ్న బహుశా ఇదే కావొచ్చు. కానీ సమాధానం మాత్రం దొరకలేదు. అసలు దేవుడు ఉంటే ఈ బాధలు, పేదరికం, అలజడి, తారతమ్యాలు, వర్ణభేదాలు వగైరా వగైరా ఎందుకు ఉన్నాయి అని కొందరి సందేహం. దానికి సమాధానంగా.. “అది వారి పూర్వ జన్మ సుకృతం” అని కొందరి పెద్దల ఉవాచ! శివుడి ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదంటారు..మరి పూర్వ జన్మలో వారి చేత తప్పులు చేయించింది ఎవరు? అప్పుడు దేవుడు లేడా? ఉంటే అప్పుడు తప్పులు జరగడానికి కారణం ఎవరు? మొదటి జన్మ మనుషులకు వదిలేసి...వాళ్ళ క్రియలను బట్టి రెండో జన్మ నుంచి దేవుడు కార్యరూపం లోకి వస్తాడా? ఏమో ఎవరికి తెలుసు దీనికి సమాధానం...ఆ దేవుడికే తెలియాలి...అరే నేను ఇప్పుడే మళ్ళీ దేవుడిని తలుచుకున్నానే...అంటే నాకు తెలియకుండానే నా మనసు దేవుడిని అంగీకరించిందా?

ఎంత గొప్ప మనిషి అయినా అన్నీ తాను అనుకున్నట్లు చెయ్యలేడు. కుటుంబం, సమాజం, ఉద్యోగ బాధ్యతలు మొదలైనవి తోడయ్యి తాను కల్లో కూడా ఊహించని పరిణామాలు ఎదుర్కోవడం చాలా సాధారణంగా జరిగే ప్రక్రియ. మనిషి తనకి కష్టాలు వచ్చినప్పుడు, అనుకోని ఇబ్బందులు ఎదురయినప్పుడు...తన కంటే బలవంతుడి తోడును, ప్రేమను, స్నేహాన్ని ఆశిస్తాడు. అదే చాలా మంది విషయంలో దేవుడికి అర్థం. మన భారాలు అన్నీ తమ మీద వేసుకోవడానికి ఎవరు ముందుకు వస్తారు? అందుకే మనిషే ముందుకు వెళ్ళి దేవుడి మెడలో కష్టాల హారం వేసి భారం దించుకుంటాడు. మరి నిజంగా దేవుడు కష్టాలు తీరుస్తాడా? తీర్చకపోవచ్చు. కానీ మనిషికి వచ్చే సగం కష్టాలు ధైర్యంగా ఉంటే చాలు...కాలంతో పాటు సమసిపోయేవే...ఆ ధైర్యాన్ని ఆ దేవుడు ఇస్తాడేమో. అందుకే మనిషి నిశ్చింతగా కష్టాలను దేవుడి ఖాతాలో వేసి బదులుగా తన ఖాతాలో ప్రశాంతతను పొందుతాడు.

అయినా పెంచి పోషించి ప్రేమను పంచే తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పే గురువులు, షరతులు లేని ఆప్యాయతను పంచే స్నేహితులు, మంచి చెడు వ్యత్యాసాలను నేర్పే సమాజం..ఈ భాండాగారాలు మనకున్న ఎన్నో సమస్యలు తీరుస్తాయి...వీరు కూడా తీర్చలేని సమస్యలుంటే బండ రాయికి అండ కోసం దండ వెయ్యడమే...

మీ..రాజశేఖర్ చెరుకూరి
ఎడిటర్, TAM పత్రిక



# 2వ వార్షికోత్సవం

ఆగస్టు 15, 2015 న స్థాపించబడిన తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్ సంస్థ కొద్ది రోజుల్లోనే తన కార్యక్రమాల ద్వారా మంచి పేరు తెచ్చుకుని మేరీలాండ్ లో పెక్కు మంది మన్ననలు పొందింది. TAM కు రెండవ అధ్యక్షుడిగా నేను ఎన్నికై అప్పుడే సంవత్సరం కాలం అయింది. అలాగే TAM కూడా తన రెండవ పుట్టిన రోజు జరుపుకుని మూడవ వసంతం లోకి అడుగిడింది. ఈ సందర్భంగా నేను అధ్యక్షుడిగా చేసిన సంవత్సర కాలంలో TAM ను మరింత ముందుకు తీసుకెళ్ళడానికి నా శాయశక్తులా పని చేశానని అనుకుంటున్నాను.

అధ్యక్ష పదవి అనేది ఒక మొక్కుబడిగా కాకుండా..నా జీవిత భాగస్వామిని, పిల్లలను కూడా సంస్థలో పాలుపంచుకునేలా చేయడం ద్వారా..TAM కూడా మా కుటుంబంలో ఒక భాగమయ్యేలా చేశాను. దీని వల్ల ఎంత శ్రమ అయినా కష్టం అనిపించలేదు. సారధిగా ఈ ఏడాది కాలంలో ఈ క్రింద పేర్కొన్న కార్యక్రమాల్లో పాలుపంచుకుని విజయవంతం చేసే అవకాశం కలిగింది. దీని వెనక మా కార్య నిర్వాహక సభ్యుల అండదండలు మాటల్లో చెప్పలేనిది. వారే నా మొదటి బలం.

- దసరా దీపావళి సంబరాలు, నవంబరు 2016
- క్రిస్మస్ వేడుకలు, డిసెంబరు 2016
- సంక్రాంతి మహోత్సవం, జనవరి 2017
- మహిళా దినోత్సవం, మార్చి 2017
- వృద్ధాశ్రమ అన్నదాన సేవలో "శివా విష్ణు" ఆలయం ద్వారా భాగస్వామ్యం, మార్చి 2017
- ఉగాది ఉత్సవాలు, ఏప్రిల్ 2017
- వినాయకచవితి వేడుకలు, పిల్లలచే మట్టి వినాయకుని తయారి, ఆగస్టు 2017
- టెబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్, సెప్టెంబరు 2017
- వేసవి సందడి (Picnic), సెప్టెంబరు 2017
- అమెరికాలో ఇర్మా తుఫాను బాధితులకు ఆర్ధిక సహాయం, అక్టోబరు 2017

తొలి అధ్యక్షుడిగా TAM కు మంచి పేరు తెచ్చిన శ్రీనివాస్ కూకట్ల నుండి అధ్యక్ష పగ్గాలను స్వీకరించి విజయవంతంగా ఎన్నో మంచి పనుల్లో భాగం అయ్యే అవకాశం ఇచ్చిన TAM సభ్యులందరికీ పేరు పేరునా నమస్సులు తెలియజేసుకుంటూ TAM అభివృద్ధికి మరింత పాటు పడతానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. అలాగే తదుపరి అధ్యక్షునిగా సేవ చేసే అవకాశం పొందిన సురేష్ గెడ గారికి నా అభినందనలు...సెలవు !!

మీ..సుబ్బు శిస్ట

# పరిమళించిన తెలుగుదనం !! TAM దసరా దీపావళి మహోత్సవం !!

చిట్టి చిన్నారుల ఆట పాటలు, నవ యువత నాట్యాలు ఒక వైపు..

బాహుబలి తో "బహు భళి" అనిపించుకున్న ప్రఖ్యాత గాయనీ గాయకులు రేవంత్, దామిని లు ఆలపించిన సుస్వరాలు మరో వైపు ..

"రస్నా పాప" సింహాద్రి భామ అంకిత ఇచ్చిన కైపు....చిలక పలుకుల లాస్య వ్యాఖ్యానం చెరో వైపు ...

నోరూరించే తెలుగింటి రుచుల ఘుమఘుమలు ఇంకొక వైపు..

ఇలా నవంబర్ 19 న మేరీలాండ్ లోని High Point హైస్కూల్ లో అంబరాన్నంటే విధంగా సాగాయి “2016 TAM దసరా దీపావళి” సంబరాలు.

క్యాలెండర్ ప్రకారం దసరా దీపావళి సంబరాలు ఆనాటికి ముగిసినా...మేరీలాండ్‌లో మహోత్సవాలకి మాత్రం తెర లేచింది. తేదీల వారీగా అందరూ ఇండ్లలో పండుగ జరుపుకున్నా..మనిషి సంఘ జీవి అనే నానుడిని నిజం చేస్తూ అందరూ ఒక నీడన చేరి పండుగను ఉత్సవంలా జరుపుకోవడం కొంతయినా మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెస్తుంది. ఇవే చేయని నాడు ఈనాటి చిన్నారులకు తెలుగింటి సంప్రదాయాలు పుస్తకాల్లో చదివినా అన్వయించుకోలేని ప్రమాదం ఏర్పడుతుంది.

హోరెత్తిన వాయుదేవుడు, జోరెత్తిన వరుణదేవుడు, ఎముకలు కొరికిన చలి ఇవన్నీ TAM సభ్యుల, శ్రేయోభిలాషుల ప్రేమకు దాసోహం అన్నాయి. మేరీలాండ్ వాయిస్, చాయిస్ TAM మాత్రమే అనే విధంగా దాదాపుగా 1000 మందికి పైగా విచ్చేసి ఎప్పటిలాగే తెలుగు మిత్రులందరూ తమ ప్రేమాభిమానాలు చాటి చెప్పారు.

పారడైజ్ ఇండియన్ కుజీన్ వారి సౌజన్యంతో కాజాలు, కజ్జికాయలు, హల్వా, పొంగలి, పులిహోర, ఉలవ చారు, మునక్కాయ జీడి పప్పు, గోంగూర పచ్చడి, కమ్మటి పెరుగు, నెయ్యి, రసం మొదలగు అచ్చ తెలుగు పిండి వంటలతో విందు భోజనం అందరికీ చిన్ననాటి పండుగను జ్ఞప్తికి తెచ్చాయి.

ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ప్రఖ్యాత యాంకర్ లాస్య తన మాటలతోనే కాక.. చిన్నారులు, యువతీ యువకులతో కలిసి హుషారుగా నాట్యం చేసి అలరించింది.




TAM అధ్యక్షులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, మరియు కార్య నిర్వాహక సభ్యులు

TAM అధ్యక్షుడు మరియు ముఖ్య వ్యవస్థాపకుడు అయిన శ్రీనివాస్ కూకట్ల 2016-17 కాలానికి గాను ఎన్నికైన అధ్యక్షుడు సుబ్బు శిస్ట ని మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను సభకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కూకట్ల మాట్లాడుతూ స్నేహశీలి సుబ్బు శిస్ట ఆధ్వర్యంలో TAM మరింత ముందుకు దూసుకెళ్ళాలని ఆకాంక్షను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమానికి దాదాపు నెల రోజులుగా ఎంతో శ్రమించిన TAM బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లకు, TAM నిర్వాహక బృందానికి, వాలంటీర్లకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. సుబ్బు శిస్ట మాట్లాడుతూ శ్రీనివాస్ కూకట్ల అకుంటిత దీక్షతో, TAM సభ్యుల సహకారంతో మేరీలాండ్‌లో TAM స్థాయిని పెంచారని, తాను సయితం శాయశక్తులా TAM అభివృద్ధికి సభ్యుల సహకారంతో మరింత కృషి చేస్తానని వాగ్దానం చేశారు. ఈ వేడుకలు ముగిసిన మరునాటి నుండి సుబ్బు శిస్ట TAM అధ్యక్షునిగా సంవత్సరం పాటు సేవలు అందిస్తారు.

TAM సలహా మండలి సభ్యులు డాక్టర్ శ్రీ యడ్ల హేమప్రసాద్ గారి చేతుల మీదగా TAM పత్రిక 2016 ప్రత్యేక సంచిక ఆవిష్కరించడం జరిగింది. అనంతరం TAM వెన్నంటి నిలిచి ఎల్లప్పుడూ అన్ని కార్యక్రమాలకు సహకారం అందించే దాతలకు జ్ఞాపికలు అందజేయడం జరిగింది. అతిథులను ఉత్సాహపరిచే విధంగా "NRI Desi Charms" పోర్టల్, "SS Events", మహేష్ నెలకుడితి, మరియు TAM వారు బంగారు నాణేలను, "Vedic Spa" వారు గిఫ్ట్ వోచర్లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి కార్యక్రమాల మధ్యలో అందజేశారు.

భోజనానంతరం మొదలైన శ్రవణానందకరమైన సంగీత కార్యక్రమంలో భక్తి పాటలు, మెలోడీలతో మొదలై ఫాస్ట్ బీట్ గీతాలతో కుర్రకారునే కాక పెద్దలను సైతం మరో లోకానికి తీసుకెళ్ళాయి. గాయనీ గాయకులు రేవంత్ మరియు దామిని కలిసి ప్రేక్షకుల్లోకి వెళ్ళి పెద్దలను సయితం పాలుపంపుకునేలా చేసి వారితో పాత సినిమా పాటలు పాడించి అలరించారు. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఆ సంగీత మహోత్సవం చివరిగా జణగణమణ గీతాలాపనతో ముగిసింది.




హీరోయిన్ అంకిత (రస్నా బేబి)




డా || శ్రీ యడ్ల హేమ ప్రసాద్ గారి చేతుల మీదుగా TAM పత్రిక 2016 ప్రత్యేక సంచిక ఆవిష్కరణ




యాంకర్ లాస్య





సింగర్ దామిని

సింగర్ రేవంత్



సభకు హాజరైన జన సందోహం





SS ఈవెంట్స్ వారి సభాలంకరణ

# Our Proud Sponsors

*Where Flavors Come First !*

*Phone us @ (410) 594 9600*

## Paradise Indian Cuisine

1660 Whitehead CT,
Gwynn Oak, MD 21207
Phone: 410.594.9600 | 410.594.0650
EMail: paradisemaryland@gmail.com
www.paradisemaryland.com

8000 Locust Mill St.
Ellicott City, MD 21043
Phone: 410.203.1115
EMail: info@paradiseellicottcity.com
www.paradiseellicottcity.com

## International Software Systems Inc.

7337 Hanover Pkwy Suite #A, Greenbelt, MD 20770
**Phone:** 301.982.9700
**Fax:** 301.982.0500
**Toll free:** 1.877.982.ISSI
http://www.issi-software.com

# Our Proud Sponsors


- ✓ Health Information Technology
- ✓ Software Engineering
- ✓ Data Management
- ✓ Cloud Engineering
- ✓ Identity and Access Management

**Chags Health Information Technology, LLC (C-HIT)**

**Address:** 10500 Little Patuxent Pkwy, Suite 400, 430 Columbia, MD 21044

**Phone:** 1 (301) 850-0630 | **Fax:** 1 (844) 248-9994

www.chitinc.com



**SUBBARAYUDU JAKKAMPUDI**

REALTOR® • BROKER

**SUN PROPERTIES, INC.**

(Licensed in Virginia and Maryland)

Phone: 301-258-9094

Cell: 301-919-2416

Fax: 240-823-1966

subbarayuduj@mris.com

www.jakkampudirealty.com

7425 NEEDWOOD ROAD

ROCKVILLE, MD 20855

# అలాంటి అమ్మాయి



-రాజశేఖర్ చెరుకూరి

"ఒరేయ్ బాలూ...వచ్చే వారం ఒంగోలు సంబంధం ఓకే చెయ్యకపోయ్యావో ఒంగో పెట్టి తంతాను. ఏదో ఒకటి చేసి ఆ అమ్మాయి చెప్పిన వాటి కన్నింటికీ సరే అని ఏడువు. ఇంట్లో నవ్వినట్లు వెర్రి నవ్వు నవ్వకు...కొంచెం ప్లెజెంట్ గా నవ్వి ఏడువ్..లేక పోతే నీ పెళ్ళి చూడకుండానే నేను వెళ్ళిపోయ్యేలా ఉన్నాను.." బామ్మ పొద్దున్నే పాడిన సుప్రభాతానికి నిద్రలేవక తప్ప లేదు నాకు.

సరేలేవే...అక్కడికి ప్రతి సారీ నువ్వు చెప్పినట్లే చేశాను కదా...అయినా "అలాంటి" అమ్మయిలు దొరికితే నేను మాత్రం ఏమి చెయ్యను? కొంపతీసి "అలాంటి" అమ్మయిలను కూడా ఓకే చెయ్యమంటావా ఏంటి ఖర్మ...అని అనుమానంగా చూశాడు బామ్మ కేసి...

బామ్మ ముఖం లో "అలాంటి" మాట విన్నా కూడా ఇదివరకంత కోపం కనపడలేదు. ఖర్మ కాలి బామ్మ కూడా ఈ విషయం లో మెత్తబడిందా ఏమిటి? అసలు నా జీవితం ఎక్కడికి పోతుంది...ఇంకా నాలుగు రోజులు ఆగితే అమ్మాయి అయితే చాలు అనుకుంటుందేమో...దేవుడా ఏమిటీ పరీక్ష...

గత కొన్ని రోజులుగా ... కాదు నెలలు, సంవత్సరాలుగా జరుగుతున్న ఈ పెళ్ళి చూపుల ప్రహసనాలు కళ్ళ ముందు...భూచక్రాల్లా బర బరా తిరిగాయి...

★ ★ ★

నా మొదటి పెళ్ళి చూపులు...భీమవరం సంబంధం...అమ్మాయి భేషుగ్గా ఉంది..."బాలూగా ! తంతే బూరెల గంపలో పడ్డావురా.." అనుకున్నా..పెద్ద వాళ్ళ మధ్య మాటలు పూర్తయ్యాక..అమ్మాయితో ఒకసారి మాట్లాడొచ్చా అని చిన్నగా అడిగా బామ్మని..

నా మాటలు విన్న బామ్మ...పుసుక్కున నవ్వి...మా బడుద్ధాయ్..మీ పిల్లతో ఏదో మాట్లాడతాడటండీ...మీకేమన్నా అభ్యంతరమా...అని వాళ్ళ పెద్దలని అడిగింది..వాళ్ళు సరే అన్నాక..నన్ను, పెళ్ళి కూతురినీ ఒక గదిలోకి పంపారు...

ఒక నిముషం ఏమి మాట్లాడాలో తెలియలేదు...అసలే మొదటి పెళ్ళి చూపులు..చివరికి ధైర్యం చేసి.."మీ పేరు ఏంటండీ" అన్నాను..."తీర్ధ" అంది ఆ అమ్మయి.

మీ పేరు బాగుందండి..మరి నా పేరు తెలుసా..అన్నాను..

తెలుసండీ...ఇందాక మీ బామ్మ చెప్పారు కదా...అంది.

మా బామ్మ చెప్పిందా...వచ్చిన దగ్గరి నుండి బామ్మ నా దగ్గరే ఉంది కదా...తనకి నా పేరు ఎప్పుడు చెప్పింది...అనుకున్నాను...

"మీ పేరు లో రెండక్షరాలే...నా పేరు లో కూడా రెండక్షరాలే"...ఏదో ఆ అమ్మయితో పులిహోర కలుపుదాం అన్నట్లు అన్నాను...

అదేంటి...మీ పేరులో నాలుగు అక్షరాలు కదా... "బ డు ద్దా య్ ..." అంది

చివ్వున తలెత్తి చూశాను ఆ అమ్మాయి వైపు...జోక్ చేస్తుందా అన్నట్లు...కానీ ఆ అమ్మాయి మొహంలో ఆ చాయలు ఏమీ కనపడటం లేదు...

ఇంతలో ఆ అమ్మాయే అడిగింది...”మీ గుంటూరు దేనికి ఫేమస్ అండీ” అని..

"కారం" తడుముకోకుండా కొంచెం కోపంగా చెప్పాను...

మా భీమవరం లో "వెటకారం" ఫేమస్ అండీ...అంది

ఇంక వస్తాను అని వడి వడిగా బయటికొచ్చేసి...అందరి కోసం వెధవ నవ్వు ఒకటి నవ్వాను...బామ్మ ని ఇక బయల్దేరదామా అన్నట్లు చూశాను...

“వెళ్ళాక మా అభిప్రాయం ఫోన్ చేసి చెప్తాం అండీ” అని బామ్మ వాళ్ళతో చెప్తుండగానే నేను బయటకి వచ్చేశా...

కార్లో కూర్చుంటూనే చెప్పాను బామ్మకి...ఈ సంబంధం మర్చిపొమ్మని..

ఇంతకీ లోపల ఏమి మాట్లాడావురా అని బామ్మ అంటున్నా వినకుండా...ఏదో పుస్తకం లో తలదూర్చి బిజీ అన్నట్లు బిల్డప్ ఇచ్చాను...అసలు లోపల జరిగింది తల్చుకుంటుంటే కోపం వస్తుంది...మనలో మన మాట...ఆ అమ్మాయిని చూస్తే భయం వేసింది...అక్కడే ఉంటే ఇంకెన్ని సెటైర్లు వేస్తుందో అని...

మర్నాడు బామ్మని అడిగాను కుతూహలంగా...”ఏమే బామ్మా వాళ్ళకి ఫోన్ చేసి చెప్పావా మనకి సంబంధం నచ్చలేదని?” అని.

నీ మొహం...నేను చేద్దాం అనుకునేలోపే వాళ్ళే చేశారు. వాళ్ళకి ఈ సంబంధం ఇష్టం లేదంట...అబ్బాయికి బొత్తిగా “సెన్సాఫ్ హ్యూమర్” లేదని వాళ్ళ అమ్మాయి చెప్పిందంట..లోపలి కెళ్ళిన రెండు నిమిషాల్లోనే ఆ అమ్మాయిని అలా అనిపించడానికి నువ్వేం చేశావ్ రా...ఏంటో ఈ కాలం పిల్లలు అనుకుంటూ వెళ్ళిపోయింది...

అమ్మ భీమవరం...ఇంత మాట అందా...మరీ అంత సెన్సాఫ్ హ్యూమర్ మనకొద్దులే అని ఆ విషయం వదిలేశాను.

రెండో సంబంధం...తెనాలి దగ్గర పల్లెటూరు.

ఏర్పాట్లు అవీ భేషుగ్గా చేశారు. ఇంటి ముందు మొక్కలు, చాలా ఖాళీ స్థలం..వెళ్ళగానే కాళ్ళు కడుక్కోవడానికి నీళ్ళు...చూడగానే వాతావరణం నచ్చేసింది.

అమ్మాయి వచ్చింది. లక్షణంగా ఉంది. మా బామ్మ వాళ్ళతో ఎక్కడెక్కడి వెనకటి తరాల బీరకాయ పీచు సంబంధం లాగాలని ఏదో మాట్లాడుతుంటే..పక్క నుంచి మోకాలి మీద నిమిరాను...మా బామ్మకి అర్థం అయ్యింది...

కట్ చేస్తే .. నేను, పెళ్ళి కూతురు..ఒక రూము..

హాయ్ .. హలో పలకరింపులయ్యాక...ఏమి మాట్లాడాలో తెలియట్లేదు..

ఇంతక ముందు అమ్మాయి నాకు సెన్సాఫ్ హ్యూమర్ లేదని చెప్పిందని, బామ్మ పుస్తకాలు వెతికి మరీ...వద్దు వద్దు అంటున్నా..నాకు కొన్ని జోక్స్ కూడా నేర్పించింది...వెధవది ఈ టెన్షన్లో ఒకటి కూడా గుర్తుకు రావడం లేదు..

ఇంతలో ఆ అమ్మాయి... "ఒకసారి మీతో సెల్ఫీ తీసుకోవచ్చా అండీ" అంది. కొంచెం సిగ్గుపడి "ఓకే షూర్..." అన్నాను.

ఫోటో తీసి ఫోన్లో ఏదో టైప్ చేస్తుంది..."మా ఫ్రెండ్స్ కి పంపిస్తున్నాను మీకు ఓకేనా" అంది నా వైపు చూడకుండానే...

వద్దన్నా ఆగేలా లేదులే అని మనసులో అనుకుని....నా ట్రేడ్ మార్కు వెర్రి నవ్వు ఒకటి నవ్వబోయి...మా బామ్మ చెప్పిన "ప్లెజెంట్" నవ్వు గుర్తొచ్చి ఒకటి వదిలాను.

ఏదో అడగాలని అడిగింది గానీ...నా అనుమానం...అప్పటికే వాళ్ళ ఫ్రెండ్స్ కి పంపేసినట్లుంది...ఆ అమ్మాయి ఫోన్ లో ఏదో మెసేజి వచ్చినట్లు ఉంది...టింగ్ టింగ్ అని మోగింది..

"మా సౌమ్యా, శిరీషలకి ఫొటో నచ్చిందట..." అంది మెసేజ్ చూసి. కొంచెం విజయ గర్వం తో కూడిన నవ్వు నవ్వబోయి...అతి కష్టం మీద "ప్లెజెంట్" నవ్వు నవ్వాను.

అంతలో మళ్ళీ...మా సుబ్బుకి నచ్చలేదట...వాడిది మరీ క్లాస్ టేస్ట్ అంది తనే.

"సుబ్బు అంటే...సుబ్బ లక్ష్మా అండీ"...కొంచెం అనుమానంగా అడిగాను...

కాదండీ మా సుభాష్ గాడు...ఫుల్లు కామెడీ చేస్తాడు...

"అంటే మీకు బాయ్ ఫ్రెండ్స్ కూడా ఉన్నారా..." అన్నాను.

"కొంపతీసి మీకు గాళ్ ఫ్రెండ్స్ ఎవరూ లేరా.." అంది ఆ అమ్మయి ఇంకా ఆశ్చర్యంగా. ఆ అమ్మాయి హావభావాలోని భావం .."నువ్వు మగాడివేనా..." అన్నట్లు ఉందని ఇప్పటికీ నా ప్రగాఢ విశ్వాసం...

"సరే ఇంక బయటికి ఏడువు.." అన్నట్లు ఫోన్ చూసుకోవడం మొదలు పెట్టింది ఆ అమ్మాయి.

గాళ్ ఫ్రెండ్స్ లేకపోవడం...అంటే...ఇంత చులకనగా చూసింది అంటే...వామ్మో...ఈవిడ బాగా అడ్వాన్స్డ్ స్టేజిలో ఉన్నట్లు ఉంది. మనం తట్టుకోలేం అని రూములో నుంచి బయటపడ్డాను.

బామ్మ దగ్గరికి వచ్చి నా "ప్లెజెంట్" స్మైల్ ఇవ్వగానే అందులో మా బామ్మకి నా అసలైన వెర్రి నవ్వు స్పష్టంగా కనిపించింది. ఎంతయినా బామ్మ కదా...

కారులో బామ్మ కి విషయం చెప్తే, బామ్మ కూడా నా బాధ అర్థం చేసుకుని ఏమీ అనకుండా మిన్నకుంది. "అలాంటి" అమ్మాయి ఆమెకి మాత్రం ఎలా నచ్చుతుంది..

## ముచ్చటగా మూడో సారి ... కర్నూలు సంబంధం...

ఈసారి కట్ చెయ్యకుండానే...అమ్మాయి, నేను...ఒక రూములో ఉన్నాం. ఎందుకంటే నేను నవ్వక ముందే మా బామ్మ వాళ్ళని అడిగేసింది.

ఇప్పటికే కొంత అనుభవం వచ్చింది కదా...ఇంకా పడటానికి సిగ్గు పెద్దగా మిగల్లేదు.

"నా పేరు బాలు అండి" అన్నాను ఇంక టైం వేస్టు ఎందుకులే అని.

నా పేరు చెప్పగానే ఫక్కున నవ్వింది ఆ అమ్మాయి. ఈ నవ్వుకు మా బామ్మ మాత్రం నేను ఏదో పెద్ద జోకు వేసుంటానని బయట గొప్పగా చెప్పి ఉంటుంది.

"దేనికండీ నవ్వారు" అన్నాను...నా ఏడుపు మొహం బయటపడకుండా...

మీ వెనకే మా తమ్ముడి క్రికెట్ బ్యాటు ఉంది. మీ పేరు బాలు అనేసరికి నవ్వు వచ్చింది. బాలు-బ్యాటు కాంబినేషన్ బాగుంది అంది మళ్ళీ నవ్వు ఆపుకుంటూ.

“మీరు భీమవరంలో చదివారా?” అన్నాను ఏదో ఆలోచిస్తూ...

లేదు ...నా ఎడ్యుకేషన్ అంతా ఇక్కడే. దేనికి అడిగారు? అంది..

కొంచెం ఎటకారం ఎక్కువైతేనూ...అని మనసులో అనుకుని..అబ్బే ఏమీ లేదు లెండి అన్నాను..

"మీకు అమ్మాయిలతో మాట్లాడటం పెద్ద అలవాటు లేనట్లుంది" అంది ఆ అమ్మాయే మళ్ళీ

"నువ్వు మాత్రం అబ్బాయిలతో మాట్లాడటంలో ఎక్స్పర్ట్ వని బాగా అర్థం అవుతుంది"...అని మనసులో అనుకుని..అవునండి నాకు ఎవరూ గర్ల్ ఫ్రెండ్స్ లేరు అన్నాను గర్వంగా..

"అంటే మీరు ఎవరికీ బాయ్ ఫ్రెండ్ కాలేకపోయారన్న మాట.." అంది ఆమె మళ్ళీ.

నీకు ఇలా అర్థం అయ్యిందా...ఇంకొంచెం సేపు ఉంటే నేను ఒక వెధవని అని నా చేతే చెప్పించేట్లు ఉంది..అనుకుని...ఒక నవ్వు నవ్వి బయటకి వచ్చాను...

ఈసారి బామ్మ వైపు కూడా చూడకుండా...బయటకి బయల్దేరాను...బామ్మ అర్థం అయిన దానిలా వాళ్ళకి ఏదో చెప్పేసి నన్ను అనుసరించింది...

“లోపలి నుంచి మీ ఇద్దరి నవ్వులు వినపడ్డాయ్ కదరా... మరి ఏమిటీ అంత సీరియస్సుగా బయటకి వచ్చావు?” అంది బామ్మ.

"బామ్మా...అవి ఇద్దరి నవ్వులు కాదు...నన్ను వెర్రి వెంగళప్పను చేసి ఆ అమ్మాయి నవ్విన నవ్వులు" అని ఎలా చెప్పను? ఏమీ మాట్లాడకుండా ఉండిపోయాను.

ఇక నీకు పెళ్ళి జరిగినట్టే అన్నట్లు బామ్మ ఒక మూలుగు మూలిగింది..

నేను ఎవరికి చెప్పినా చెప్పకపోయినా నా పర్సనల్ విషయాలు ఒక్క నా చిన్ననాటి స్నేహితుడు భాను గాడితో చెప్తాను. వాడికి క్రిందటేడాదే మంచి సంబంధం కుదిరి పెళ్ళి అయ్యింది. వాళ్ళ ఇంటికి ఎప్పుడు వెళ్ళినా..ఆ అమ్మాయి నన్ను సొంత అన్నయ్య లాగా ఆదరిస్తుంది.

ముచ్చటగా మూడో సంబంధం సమర్పయామి అయ్యాక...వాడితో జరిగిన విషయాలు అన్నీ పూస గుచ్చినట్లు చెప్పి...సలహా అడిగాను...

అరేయ్ బాలు...నీ అంతగా నువ్వు అడిగితే తప్ప..ఎదుటి వాళ్ళు చెప్తే నువ్వు అస్సలు వినవు అని నాకు తెలుసు కాబట్టే నీకు ఇన్నాళ్ళూ నేను ఈ విషయంలో సలహాలు ఏమీ ఇవ్వలేదు...అన్నాడు భాను.

ఏడిశావ్ కానీ....నాకు కూడా ఒక మంచి సంబంధం చూడొచ్చు కదా...అని అడిగాను వాడిని..

మంచి సంబంధం అంటే .. ముందు నీ మనసులో గూడుకట్టుకున్న డెఫినిషన్ మార్చుకోరా...

అసలు అమ్మాయి కాస్త చనువుగా మాట్లాడితే అనుమాన పడటం...బాయ్ ఫ్రెండ్స్ ఉన్నారంటే బెంబేలెత్తి పోవడం మానెయ్యి. నా వైఫ్ కి పెళ్ళి కాక ముందు చాలా మంది బాయ్ ఫ్రెండ్స్ ఉన్నారు తెలుసా...ఫ్రెండ్స్ గా ఉన్న బాయిస్ అందరూ నువ్వనుకునే బాయ్ ఫ్రెండ్స్ అవ్వాలని లేదు.. అంతెందుకు....తనకి వాళ్ళ సీనియర్ ప్రొపోజ్ చేస్తే..."మా ఇంట్లో వాళ్ళకి ఇష్టం అయితే ..నాకు అభ్యంతరం ఏమీ లేదు.." అందంట. కాకపోతే ఏవో కారణాల వల్ల పెద్ద వాళ్ళకు పొసగక కుదరలేదంట...ఇంకా చెప్పబోతున్న భాను గాడిని ఆపాను.

"అయితే నీకు ఇవన్నీ పెళ్ళికి ముందే చెప్పిందా..." అని అడిగాను. వాళ్ళ సీనియర్ సంగతి పెళ్ళి చూపుల్లోనే చెప్పింది. బాయ్ ఫ్రెండ్స్ గురించి పెళ్ళికి ముందే చెప్పింది. అయినా...ఇంకా చెప్పకుండా చేసుకునే వాళ్ళు...ఈ లోకంలో చాలా మంది ఉన్నారు. వాళ్ళు అందరూ సుఖంగా లేరనా నీ అభిప్రాయం?

కాలేజీ రోజుల్లో కలిసి మెలిసి తిరగటం అనేది ఈ రోజుల్లో చాలా కామన్ విషయం. ఆ మాత్రం అబ్బయిలతో కలివిడిగా ఉండకపోతే అసలు అబ్బాయిల మనస్తత్వాలు ఎలా ఉంటాయో వాళ్ళకి ఎలా తెలుస్తాయి? ఇంట్లో అన్నదమ్ములు ఉన్నా కూడా...ఇంట్లో ఉండే తీరుకు..బయట ప్రవర్తించే తీరుకి చాలా తేడా ఉంటుంది...

అబ్బాయిలకి ఆమడ దూరంగా ఉండే అమ్మాయిలందరూ గొప్ప సంస్కారులు అవ్వాలని లేదు...కలివిడిగా తిరిగే వారు చెడిపోయినట్లూ కాదు. మా కొలీగ్ శ్రీధర్ విషయంలో ఇలానే జరిగింది. వాడు కూడా నీలాగే అమాయకురాలు కావాలి అని వెతికి వెతికి చేసుకున్నాడు. ఇంక చూడు...వాడు అమావాస్యకి పున్నమికి ఒకసారి పార్టీల్లో కొంచెం మందు పుచ్చుకున్నా...వాడొక తాగుబోతని పుట్టింట్లో చెప్పి నానా రభసా చేసింది. ఇంక ఇంటికి అతని స్నేహితులెవరన్నా వచ్చినా కూడా బయటకి కూడా రాదంట. వాడి బాధ చూసి నాకే జాలి వేసింది. మరి నువ్వు కూడా అప్పుడప్పుడూ మీ ఆఫీసు పార్టీల్లో తప్పక దమ్ము లాగుతావు...బీరు కొడతావుగా...బాగా ఆలోచించుకో..

ఇందు మూలంగా నేను చెప్పొచ్చేదేటంటే...ఓపెన్ గా మాట్లాడే అమ్మాయిని పెళ్ళి చేసుకోవడమే బెటర్. అమ్మాయి ఏదో జోక్ చేసిందనో, బాయ్ ఫ్రెండ్స్ ఉన్నారనో నువ్వు రిజెక్ట్ చెయ్యాల్సిన అవసరం లేదు. అసలు నిన్ను మోసం చెయ్యాలి అనుకున్న వాళ్ళు ఈ విషయాలు నీ దగ్గర బయట పెట్టరు. ఈ విషయం తెలుసుకో... అని నాకు దాదాపుగా బ్రెయిన్ వాష్ చేశాడు భాను.

⋆ ⋆ ⋆

ఇంక బామ్మ చెప్పిన ఒంగోలు అమ్మాయిని చూడటానికెళ్ళే రోజు రానే వచ్చింది...

ఇంట్లోకి సాదరంగా అహ్వానించారు. హాల్లో కూర్చున్నాం.

బామ్మ ఎంతసేపటికీ అడగకపోయేసరికి చివరికి వాళ్ళే "అబ్బాయి అమ్మాయితో ఏమన్నా మాట్లాడతాడా అండీ.." అన్నారు.

ఆ అమ్మయి ఎవరో అన్నదని కాదు కానీ...నా పేరుకు తగ్గట్టే లోపలికి "బాలూ" లా వెళ్ళడం...బయటకి బంతి లా రావడం విసుగొచ్చింది.

"పర్లేదండీ ఇక్కడే మాట్లాడుకుంటారు" అని చెప్పింది బామ్మ.

నేను ఎంత సేపూ మాట్లాడకుండా నీళ్ళు నములుతుంటే... "ఏదో ఒకటి మాట్లాడరా" ..అంది బామ్మ నన్ను పక్క నుంచి పొడుస్తూ...

ఇంక తప్పక..."మీ పేరు ఏంటండీ"...అన్నాను...అరిగిపోయిన టేప్ రికార్డర్ లాగా...

"నా ప్రొఫైల్ మీ పెద్ద వాళ్ళకు పంపినప్పుడు అందులో వివరాలు అన్నీ రాసి ఇచ్చామే. మీరు చూడలేదా.." అని అడిగింది ఆ అమ్మాయి.

నిజమే...ఇన్నాళ్ళూ ఎంత చచ్చు ప్రశ్న అడుగుతూ వచ్చాను...అనిపించింది...ఆ అమ్మయి పేరు "శశివదన" అని రాసి ఉంది అందులో.

"బాలు గారు అంటే నాకు చాలా అభిమానం.." అన్న ఆ అమ్మయి మాటలకి ఖంగుతిని ఆ అమ్మయి వైపు తలెత్తి చూశాను.

"సారీ..ఐ మీన్ ఎస్పీ బాలు గారి గురించి చెప్పాను.." అంది ఆ అమ్మాయి.

చిన్నగా నవ్వాను. నేను కూడా బాలు గారంటే చెవి కోసుకుంటాను మరి !

"బాలు అన్న పేరు కూడా నాకు చాలా ఇష్టం..." మళ్ళీ అంది ఆ అమ్మాయే.

ఈసారి ఆ అమ్మాయి అన్న మాటలకు సూటిగా ఆమె కళ్ళల్లోకి చూడలేకపోయాను. నిజంగానే ఒక "ప్లెజెంట్" స్మైల్ మనసులో వేసుకున్నాను.

ఇంక ఉండబట్టలేక మనసులో దాచుకున్న ప్రశ్న అడిగేశాను. "మీకు బాయ్ ఫ్రెండ్స్ ఉన్నారా..." అని.

ఒక ఇద్దరు ముగ్గురు ఉన్నారు. అప్పుడప్పుడు వాళ్ళు, నేను, ఇంకొంత మంది అమ్మాయిలు కలిసి కంబైండ్ స్టడీస్ చేస్తాం...సినిమాలకు వెళ్తాం...మా ఇంటికి కూడా అప్పుడప్పుడు భోజనానికి వస్తుంటారు. యాక్చువల్లీ ఈ పెళ్ళి చూపులు రిజల్ట్ వినడానికి నా కాల్ కోసం వెయిట్ చేస్తున్నారు కూడా... నవ్వుతూ చెప్పింది..

"ఇంకొక విషయం...ఇంతకు ముందు నాకు రెండు పెళ్ళి చూపులు జరిగాయి. వాళ్ళకి కూడా ఈ విషయాలు చెప్పాను...ఎందుకంటే నా మనస్తత్వం వాళ్ళకి నచ్చి చేసుకుంటే మంచిది కదా అని" అంది.

"మరి వాళ్ళు ఏమన్నారు?' సిగ్గులేకుండా నా కుతూహలం బయటపెట్టాను.

"ఇంటికెళ్ళి కబురు చేస్తాం అన్నారు..." నవ్వుతూ అంది.

ఒకసారి అందరి వైపు చూశాను. ముందుగా అమ్మాయి తల్లిదండ్రుల వైపు. చాలా నిర్మలంగా ఉన్నారు. వాళ్ళ అమ్మాయి బాయ్ ఫ్రెండ్స్ గురించి చెప్తుందన్న బెరుకు, ఇబ్బంది వాళ్ళలో ఏ మాత్రం నాకు కనిపించలేదు.

బామ్మ వైపు చూశాను. "చచ్చింది గొర్రె. ఈ సంబంధం కూడా హుష్ కాకీ..." అన్నట్లు ఉన్నాయి బామ్మ చూపులు...

"బామ్మా... నాకు నచ్చింది...మన తరపు నుంచి...వోకే అని చెప్పు...." అన్నాను శశివదన కళ్ళల్లోకి చూడటానికి ప్రయత్నిస్తూ...

బామ్మ ఆశ్చర్యపోయింది...నిజమా కాదా అన్నట్లు చూసింది.."శుభస్య శీఘ్రం" అంది.

పెద్ద వాళ్ళు ఏదో మాట్లాడుకుంటున్నారు. తాంబూలాలు ఇచ్చి పుచ్చుకుంటున్నట్లు కూడా అనిపిస్తుంది...నాకు శశి "వదనం" తప్ప ఏమీ కనిపించడం లేదు..

* * *

బయటికి వస్తూ...భాను గాడికి మెసేజి పెట్టాను. "ఒరేయ్ నీకు చెల్లెలు దొరికింది" అని..

వెంటనే ఫోన్లో మెసేజ్ వచ్చింది...భాను గాడి రెప్లై ఏమో అనుకుని చూశాను.

"హై..అయాం శశివదన ! ఇంతకీ ఒక విషయం అడగటం మర్చిపోయాను...మీకు గాళ్ ఫ్రెండ్స్ ఉన్నారా?"

"ఉంది. శశివదన అని ఒకే ఒక అమ్మాయి..." రిప్లై పెట్టాను.

ఒక స్మైలీ రెప్లై గా వచ్చింది.

కారులో తిరిగి వస్తుంటే బామ్మ అడిగింది...మొన్నటి దాకా "అలాంటి" అమ్మాయిలు వద్దన్నావు కదరా...ఇప్పుడు ఏమిటీ మార్పు? అని

ఆ అమ్మాయి "అలాంటిది...ఇలాంటిది కాదు బామ్మా...మనలో ఒకరి లాంటిదే.." అని నవ్వుతూ బామ్మను హత్తుకున్నాను.

# Our Proud Sponsors

UNiFY
Solutions Inc.

- Application Development
- Integrated Services Offerings
- ERP & CRM Practice
- Infrastructure & DBA Services
- Unify AppWorld

**Unify Solutions, Inc.**

4 West Rolling Crossroads, Suite #9
Catonsville, MD 21228
Phone: 410-455-5152 | Fax: 410-455-5153
www.unifysolutions.com

SNEHA INDIAN CUISINE

6600 Baltimore National
Pike, Catonsville, MD 21228
**Phone:** (443) 251-2187
info@SnehaIndianCuisine.com
http://www.snehaindiancuisine.com

# కోలాహలంగా క్రిస్మస్ వేడుకలు

(TAM - ZION చర్చి సంయుక్త నిర్వహణ)

తెలుగు ప్రజల అభిమతమే తమ మతంగా...సమాజంలో సమానత్వమే ధ్యేయంగా... తెలుగు సంఘాలకు సరికొత్త నిర్వచనం తెలుపుతూ...ఇంతకు మునుపెన్నడూ మేరీలాండ్ చుట్టుపక్కల ఏ తెలుగు సంఘం తలపెట్టని విధంగా TAM సభ్యులు ZION చర్చి వారి స్నేహ సహకారంతో 2016 క్రిస్మస్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.

దాదాపు 300 మంది వరకు పిల్లలు, పెద్దలు పాల్గొన్న ఈ వేడుకల్లో మేరీలాండ్ నలుమూలల నుండి వచ్చిన తెలుగు వారందరికీ "పారడైస్ ఇండియన్ కుజీన్" వేదిక అయ్యింది. కార్యక్రమాన్ని ప్రారంభించిన TAM అధ్యక్షుడు సుబ్బు శిస్ట అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి అన్ని మతాల వారిని స్నేహపూర్వక వాతావరణంలో ఒక్క తాటి పైకి తెచ్చే క్రిస్మస్ పండుగ అంటే తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గొప్ప చేయూత నిచ్చిన ZION చర్చి వారికి తన అభినందనలు తెలియజేశారు. తరువాత ZION చర్చి తరఫున పాల్గొన్న తెలుగు మిత్రులు 'క్రిస్టమస్ కారోల్' గానం చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ఫాదర్ మార్టిన్ తమ క్రిస్మస్ సందేశం వినిపించి క్రిస్మస్ పండుగ యొక్క గొప్పదనం మరియు విశేషాలు తెలియజేశారు.

పిమ్మట చిన్నారులు ఆట పాటలు, వాద్య ప్రయోగం, నాటికలు ద్వారా అందరినీ అలరించారు. TAM మరియు ZION చర్చి వారు విడివిడిగా చిన్నారులకు, పెద్దలకు క్రిస్మస్ బహుమతులు, 2017 కాలెండరు ఇచ్చారు. తమ కార్యక్రమాల్లో కమ్మటి భోజనానికి పెట్టింది పేరయిన TAM తన పేరు నిలుపుకుంటూ "పారడైస్ ఇండియన్ కుజీన్" వారి సౌజన్యంతో పసందైన వంటకాలు వడ్డించారు.

ఈ కార్యక్రమానికి TAM మరియు ZION సభ్యులే కాక మేరీలాండ్ తెలుగు మిత్రులు ఎందరో పాల్గొని TAM క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన తీరుని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన తెనాలి శాసనసభ్యులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ దేశమేగినా కలిసి ఉండే స్వభావమే తెలుగు వారి విజయానికి పరోక్ష కారణమని తెలిపారు.

చివరిగా TAM అధ్యక్షుడు సుబ్బు శిస్ట ఈ కార్యక్రమ నిర్వహణకు ఎంతో గొప్ప సహకారం అందించిన TAM సభ్యులు, ZION చర్చి సభ్యులకి కృతజ్ఞతలు తెలియజేసి, క్రిస్టమస్ వేడుకలు ప్రతి యేటా ఇలానే ఘనంగా జరుపుకుందామని అభిలాషించారు.




Merry Christmas
TAM


Merry Christmas
TAM


TAM
స్వాగతం!
సుస్వాగతం!!
Telugu Association of Maryland
మేరీలాండ్ తెలుగు సంఘం


TAM

# స్వర్గం



"Be careful about what you wish for.... you may get it"
"మీరు కోరుకునేది జాగ్రత్తగా కోరుకోండి. ... అది మీకు దక్కొచ్చు"
----- (పురాతన సామెత)

-రవి కొప్పరపు

★ ★ ★ ★ ★

నేనొక దొంగని. దోచుకుంటాను. నా దొంగతనం గురుంచి మీకు తెలిసినా మీరు ఏమీ చెయ్యలేరు. ఎందుకంటే నా అవసరం మీకుంది. నా అవసరం మీలాంటి చిన్న, మధ్యతరగతి వాళ్ళకేకాదు, డబ్బున్న వాళ్ళకి కూడా వుంది. నా ఉద్యోగం అలాంటిది. నేనొక ఇంటర్నేషనల్ బ్యాంక్ కి ఏరియా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ని. నా కింద దాదాపు వంద మంది పని చేస్తారు. మీలాంటి మధ్య తరగతి పామరులకి అప్పు కావాలన్నా (అఫీషియలుగా), డబ్బు కావాలన్నా (అనఫీషియలుగా), లేదా 'పెద్దవాళ్ళకి' డబ్బు లావాదేవీలు చెయ్యాలన్నా నా దగ్గరికి రావలసిందే. ఆఫ్కోర్స్, వేరే బ్యాంకులు ఉన్నాయనుకోండి. మీలాంటి చిన్న, చితక కుటుంబీకులు అలాంటి చోటికి వెళ్ళచ్చు. దాని వల్ల నాకు పెద్ద నష్టం లేదు. కాని ' పెద్ద వాళ్ళు ' నా దగ్గరికే వస్తారు. నేనిచ్చే సర్వీసు అలాంటిది మరి.

దొంగ అక్కౌంట్లు సృష్టించి, వేరే మారు పేర్లు మీద పెట్టి, 'పెద్ద వాళ్ళకి ' బాగా హెల్ప్ చేస్తాను. దాని మీద వచ్చే కమీషను మీ సంవత్సర ఆదాయనికి నాలుగు రెట్లు ఉంటుంది. అలాగే, మీకు తెలియకుండా మీ పేరు మీద అక్కౌంట్లు ఓపెన్ చేసి, దాని మీదా కమీషను ఫీజు పెట్టి, మీ దగ్గర డబ్బు గుంజుతా. ఆ డబ్బు కొంత 'పెద్ద వాళ్ళకి ' ఇస్తా, దానికి తిరుగు సహాయంగా వాళ్ళు నన్ను పోలీసు కేసులు, వాటి నుంచి కాపాడతారు. మీరు గొంతెత్తి ఏమిటిది అని ప్రశ్నిస్తే, మీ ఇల్లు వాకిలి ఊడ్చి, మిమ్మల్ని జైలుకు కూడా పంపగలను. ఇంకా గొడవ చేస్తే.....ఈ మధ్య రోడ్డు మీద తాగి కార్లు, ట్రక్కులు నడుపుతుంటారంట. మరి మీరు బయటకి వెళ్ళేటప్పుడు జాగ్రత్త సుమా. కొంతమంది మా మధ్య తరగతి కస్టమర్లు ఇలానే పాపం పోయారు. ఏమిటో, ఇలా గొడవ చేసిన వాళ్ళకు మాత్రామే కాకతాళీయంగా జరిగింది.

డబ్బు పవరు అలాంటిది మరి. నాకు డబ్బు కావాలి, మీ దగ్గర అది వుంటే మిమ్మల్ని ఇంకా సంపన్నవంతుల్ని చెయ్యగలను. లేదంటే మీరు నాకు అనవసరం. అసలు నేను పదిహేడేళ్ళ క్రితం పెళ్ళి చేసుకుంది కూడా అందుకే. కట్నం కోసం. పెళ్ళి అంటే గుర్తొచ్చింది, నాకు అమ్మాయిల వ్యామోహం కూడా వుందండోయ్. మనలో మాటకాని, ఎవరికి వుండదు? డబ్బు కోసం పెళ్ళైతే చేసుకున్నా కాని, మా ఆవిడతో పెద్ద పడదు. తను ఓమాదిరిగా వుంటుంది. అందుకే, కలిసే వున్నా, ఎవరి 'జీవితాలు ' వాళ్ళవి. మరి నా వ్యామోహం తీరేదెలా? చింతించకండి సార్, మా కస్టమర్లు ఉన్నారు కద. అందులో కొందరు బాగా కష్టాల్లో వున్నవాళ్ళు, యుక్త వయస్సు వాళ్ళు ఉంటారు. కాబట్టి....

నాకెన్నో కోరికలున్నాయి. అనంతమైన డబ్బు కావాలి, ఆర్భాటమైన జీవితం, విలాసవంతమైన భవనం కావాలి. చుట్టూ అద్భుతమైన అందాలరాసులు ఎప్పుడూ ఉండాలి. నేనేమి చెప్తే అది చేసే పని వాళ్ళు ఉండాలి. డబ్బు లేని వాళ్ళని అసహ్యించుకోవాలి, వాళ్ళని కించపరచాలి..ఆ వికృతానందం పొందాలి. నన్ను ఒక ఘనమైన వ్యక్తిగా చూసి, 'పెద్ద వాళ్ళు ' నన్ను కలవడం కోసం ఎదురు చూడాలి. ఓహో...ఇంకా చాలా వున్నాయిలెండి.

ఏమిటి, నన్ను అసహ్యించుకుంటున్నారా? అంత కన్నా మీరేమి చెయ్యలేరు....మీ దగ్గర డబ్బు లేకపోతే. 'పెద్ద వాళ్ళు ' అసహ్యించుకున్నా, వాళ్ళ పని జాగ్రత్త గా చేస్తే, వాళ్ళు పట్టించుకోరు, పైగా వాళ్ళు కూడా నా బాపతే. కాకపోతే వాళ్ళ దగ్గర విపరీతమైన డబ్బుంది. నాకూ వాళ్ళ లెవెల్ కి వెళ్ళాలని ఆశ. ఆ ఆశే నన్ను ఈ అర్ధరాత్రి వేళ, పెద్ద గోడౌను లో ఒక కుర్చీకి కట్టేసి, మొహం మీది దెబ్బలతో, ఒంటి మీద వేడి వాతలతో, తల నుంచి ధారగా రక్తం కారుతూ, చావును దగ్గర చేసింది.

ముందే చెప్పాగా, 'పెద్ద వాళ్ళ ' పని జాగ్రత్తగా చెయ్యాలని. వాళ్ళ అక్కౌంట్లు ఏళ్ళ తరబడి 'సర్దుతున్నా '. మరి కళ్ళ ముందు అంత డబ్బు కనపడుతూ, మనది కాకపోతే ఉస్సూరుమనదు? అందులో కొంచెం,... పిసరంత, తీసుకొని ఒక ఫేక్ అక్కౌంట్లో వేసుకొని పోతే, రాను రాను అది పెద్దదవుతుంది. ఆ పిసరంత పెద్దది కాదు. తీసినట్టు ఎవరికీ తెలియకపోవచ్చు. కాని ఆ పిసరంత ని మళ్ళీ మళ్ళీ తీసుకుంటే? అది 'పెద్దదయ్యాక ' వేరొక ఫేక్ అక్కౌంటుకి మార్చి, మళ్ళీ అది పెద్దదయ్యాక మళ్ళీ ఇంకో అక్కౌంటు సృష్టించి....సర్లేండి, ఇంతకి చెప్పొచ్చేదేమిటంటే, పెద్దవాళ్ళ దగ్గర నుంచి కొంచెం, కొంచెం డబ్బు కాజేశా. కొంచమే కదా, వాళ్ళకు తెలియదు, పైగా నేనే కదా లావాదేవిలన్నీ చూసేది.

వాళ్ళు పెద్ద వాళ్ళు ఊరికనే అవ్వరు కదా. వాళ్ళకు తెలిసిపోయింది. ముందు ఇది వాళ్ళ కోసమే చేస్తున్నానని బుకాయించాను. అసలు విషయం అది కాదు. నేను కాజేసిన డబ్బు చాలా మొత్తమే కాని, వాళ్ళకి పెద్ద ప్రాబ్లెం కాదు. ప్రాబ్లెం ఏమిటంటే నా 'వ్యామోహం '. మొత్తం స్టోరీ ఎందుకులెండి, నేను ఎవరినైతే తాకకూడదో, వాళ్ళని తాకాను. అది కూడా తాగి వున్న మైకం లో. పైగా వాళ్ళెవరి తాలూకనో చెప్తే, నేను ఇంకా రెచ్చిపోయి, నా 'పని ' చెయ్యకపోతే వాళ్ళ బండారం బయటపెడతానని బెదిరించా.

మెల్లగా స్పృహ వచ్చేసరికి, ఇదిగో ఈ గోడవునులో, కుర్చీ కి కట్టేసి వున్నా. ఎదురుగా నలుగురు ధృడమైన ఆజానుబాహులు. వాళ్ళ చేతుల్లో రకరకాల వస్తువులు ఉన్నాయి. అవి నా శరీరం మీద అల్రెడీ 'శ్రమ ' పడినట్టు గుర్తులు. ఒక 'పెద్దాయన ' ముందుకి వచ్చి, అక్కౌంట్ల గురుంచి అడిగి, నేనేమీ చెప్పక పోయేసరికి, ఎదురుగా వున్న ఒక ఆజానుబాహుడి భుజం మీద చెయ్యేసి, నా వంక ఒక క్షణం చూసి వెళ్ళిపోయాడు. అతను పక్కనే మండుతున్న వెల్డింగ్ రాడ్డు అందుకున్నాడు. ఓహ్...నా చావు తొందరగా రాదన్నమాట. సరే, నేను రప్పిస్తా. ఏమో, నేను బయటపడచ్చు కూడా. అంత బాధలోను నేను కుర్చీ తో సహా గభాలున లేచి, ఆ ఆజానుబాహుడి వైపు దూసుకెళ్ళి, గుద్దాను. అతనికేమి అవ్వలేదు కాని, కొంచెం తడపడ్డాడు. ఇంతలో మిగతా వాళ్ళు వచ్చి మళ్ళీ నన్ను కూర్చోబెట్టి, పట్టుకున్నారు. నా కాలుకి కట్టిన తాడు కొంచెం వదులైంది. మెల్లగా వదిలించుకొని, కాలితో ఒకడి 'కింద ' కొట్టి, లేచి పరిగెత్తా...కుర్చీ తో సహా. మూడడుగులు వేసేసరికి నా తల లో ఒక బుల్లెట్టు దిగింది....కళ్ళారిపోయేముందు చూశా..ఎదురుగా గన్ తో ఆ పెద్దాయన...సక్సెస్! చావు తొందరగా వచ్చింది.

★ ★ ★ ★ ★

"మిస్టర్ వామన్, లేవండి...హలో...లేవండి సార్". ఎవరో పిలుస్తున్నారు నన్ను. కళ్ళు తెరవడానికి ప్రయత్నం. కుదరట్లేదు. "ప్రయత్నించండి సార్, మెల్లగా తెరవండి". కష్టం మీద కొద్దిగా తెరుస్తున్నా. మసగ్గా వుంది. ఎక్కడున్నా? గుర్తొచ్చింది... గోడవున్లో...ఆ నలుగురు ఆజానుబాహులు, 'పెద్దాయన ', కట్టేసిన కుర్చీ.....తలకి బులెట్టు....

ఠక్కున మెలుకువ వచ్చింది, కానీ కళ్ళు ఇంకా తెరుచుకోలా..."లేవండి సార్, అదీ, మెల్లగా కళ్ళు తెరవండి". ఎవరిదా గొంతు? పెద్దాయనదా? నన్ను కాల్చి కళ్ళు తెరవమంటాడేమిటి? పోలీసులా? అసలు నాతో నేను మాట్లాడటమేమిటి? నా తలలో బుల్లెట్ ఏమైంది? కళ్ళు పూర్తిగా తెరిచా. నా మొహంలోకే చూస్తూ, మోకాలి మీద కూర్చున్నాడొకతను. పొడవాటి నల్ల కోటు, జుట్టు నూనె రాసి వెనక్కి దువ్వినట్టు వుంది. నా మొహాన్ని కదుపుతూ, "లేవండి సార్, మీరు వచ్చి కొంత టైమైయ్యింది."

లేచి కూర్చున్నా. చుట్టూ చూస్తే తెల్లటి పాల రాళ్ళ లాగా వున్న అత్యంత విశాలమైన గోడలు నలువైపులా....పైన చూస్తే అసలు సీలింగు వుందో లేదో తెలియట్లే..అంతా తెల్ల మయం. కాని కంటికి కాంతివంతంగా ఏమీ లేదు. పిచ్చివాడిలా చుట్టూ చూస్తుంటే, నా పక్కనున్నతను " ఆ..మిస్టర్ వామన్, మీరు కొంచెం సర్దుకుంటే మీతో మాట్లాడాలి"...

"ఆ..ఏంటి?" ఇది నా ఊహ? నిజమా?
"మీతో కొంచెం మాట్లాడాలి సార్"
"మీ...మీరు...నే..నేనెక్కడ.." ఎక్కడ మొదలెట్టాలి, ఏమడగాలి?
"అదే.. వస్తున్నా. నా పేరు కాల్. అదే, ఫోన్లో వచ్చే కాల్ లాగన్నమాట. మీరొస్తున్నారని తెలిసి మీ కోసం వెయిట్ చేస్తున్నా. మీకవసరమైన సదుపాయాలన్నీ రెడీ చెయ్యాలి. మీకేం కావాలో చెప్తే, అవి తయారు చేస్తా"
ఏమిటీ పిచ్చి వాగుడు? ఈ కాల్ గాడెవడు?
"నేనెక్కడ వున్నాను? మీరెవరు? పోలీసులా? " తల తడుముకుంటున్నా, బుల్లెట్ దెబ్బ కోసం.
ఆ కాల్ గాడు నిట్టూర్చాడు..

" సార్, మీ తల లోకి బుల్లెట్ దిగింది. మీరు చనిపోయి చాలా సేపయ్యింది. ఇక్కడ మీరున్నది భూమి మీద కాదు...ఆ..చెప్పాలంటే ఆకాశంలో కూడా కాదు...అసలు ఎక్కడా కాదు ఈ ప్రదేశం. కొంత మంది చనిపోయిన తరువాత ఇక్కడికి వస్తారు, మీలాగ. మీకు కావలసినవి చూడటం నా భాధ్యత. మీరు కాస్త కుదురుకుని, మీకేం కావాలో చెప్తే నేను మొదలెడతాను. ఇంకా చాలా మందికి కూడా చెయ్యాలి"
సో...నేను చచ్చానన్న మాట. ఫినిష్. నా జీవితం అయిపోయింది. ఇది నిజమా? కలేమో, యమగోల సినిమా లాగ. కాని అందులో ఎంటియారు యమలోకం లోకి కదా వెళ్ళింది. ఇది చూస్తే స్వర్గం పోలికలు కనపడుతున్నాయి. పైగా వీడెవడో ఏం కావాలి అని వెంటపడుతున్నాడు. మన పురాణాల్లో స్వర్గం లాగా లేదు. అయినా నేను స్వర్గం లోకి వెళ్ళడమేమిటి? తల పట్టుకొని అడిగా,
"అంటే...ఇది స్వర్గమా? నేనేం అడిగినా ఇస్తారా?"
కాల్ చిన్నగా నవ్వు..
"మీరడగి చూడండి".
"ముందు ఒక బెడ్డు తయారు చెయ్యి, దిమ్మగా వుంది. పడుకొని లేచిన తరువాత చెప్తా"
"ఒక్క బెడ్డేంటి సార్, దానికి తోడు, రూము, భవనం అన్నీ ఏర్పాటు చేస్తాను...మీరు ఒప్పుకుంటే"
అసలే చచ్చి నేను షాకులో వుంటే వీడేంటి నాతో ఈ పరాచికాలు? సరే కానిద్దాం.
తలాడించాను, అవునన్నట్టు.
కాల్గాడు చప్పట్లు కొట్టాడు, ఒక పెద్ద లిమోసీన్ కారు వచ్చింది. వాడు తలుపు తెరిచి, వంగి వినయంగా నాకు లోపలికి దారి చూపించాడు. ఇదేదో అనుమానంగా అనిపించింది నాకు. నేను చావలేదేమో....ఆ 'పెద్దవాళ్ళు ' దండోపాయం పనిచెయ్యలేదని, సామ లేదా దానోపాయం ప్రయత్నిస్తున్నారేమో. నేను మెల్లగా లేచి, కారులోకి తొంగి చూసి, ఏమి లేదని కంఫర్మ్ చేసుకొని కూర్చున్నా. లిమోసీన్ కాబట్టి, లోపల మామూలు కారు కంటే విశాలంగా ఉంది. సీట్లు రౌండుగా పేర్చి ఉన్నాయి. నాకెదురుగా కూర్చున్నాడు కాల్ గాడు.
"ఎక్కడికి వెళ్తున్నాం?" అడిగా.
"మీ భవనానికి, అక్కడ మీరు కోరుకున్నట్టు విశ్రాంతి తీసుకొని, తరువాత ఏం చెయ్యాలో చెప్పండి నాకు"
"ఈ కారెవరిది?" అనుమానంగా అడిగా.
"మీదే సార్. అసలు మీకర్థం కావటంలేదనుకుంటా. మీరు ఇక్కడ ఏం కావలంటే అది చేసేలా చూడటమే నా పని. ఈ కారు మీకు నచ్చలేదా? మార్చేద్దాం"
"కారు బ్రహ్మాండంగా వుంది కాని, నేను కొనకుండా నాదేంటి? అసలు డబ్బులెక్కడివి? నా దగ్గర నుంచి చివర్లో అడుగుతారా?" ఇంకా నమ్మట్లేదు.
"లేదండి. ఇది మీదే. ఇక్కడ అంతా ఫ్రీ మీకు. మీ భవనం, కారు, భోజనం, బట్టలు అన్నీ మీ ఇష్టం."
మెల్లగా అడిగా "మరి, వస్తువులు సరే. మరి నాకు డబ్బులు కావాలంటే?"
"ఎంత కావాలి మీకు?"

పిచ్చోడు...సరే అడుగుదాం "కోటి రూపాయలు"

మౌనం దాల్చాడు. నోటికొచ్చినట్టు మాట్లాడాడు, కోటి అడిగేసరికి నోరుమూసుకున్నాడు.

ఇంతలో కారు ఆగింది. కాల్ గాడు, తలుపు తీసి బయట నుంచున్నాడు. నేను కారులోంచి బయటకి వచ్చి చూస్తే, అద్భుతమైన భవనం. ముందర అత్యంత మనోహరమైన గార్డెన్. దాని మధ్యలో నీళ్ళ ఫౌంటైన్. కారు ఒక పోర్టికో ముందు ఆగింది.

తలుపు తీసి లోపలికి వెళ్ళాం. అదేదో సినిమాల్లో వేసిన సెట్ లా ఉంది..పేద్ద హాలు, సోఫాలు, రౌండు మెట్లు, ఎవరో ఇద్దరు, ముగ్గురు నౌకర్లు, ఇంకా ఏవేవో..

"సార్, మీరు ఒకసారి ఆ డ్రెస్సర్ తీసి చూడండి" కాల్ గాడు అన్నాడు.

అది తీసి చూస్తే, నోట్ల కట్టలు! కుప్పలు తెప్పలుగా. పట్టుకొని నిజమో కాదో చూశాను..బ్యాంకు అలవాటు కదా. నిజంవే!

"ఏంటిది? ఎవరిది?"

"మీదే సార్. కోటి రూపాయలు కావాలన్నారుగా. ఇదిగో"

చెయ్యి వణికింది. ఇది నిజంగా స్వర్గమా?

"ఇవి నావా? ఇంకా కావాలంటే?"

"అడగండి సార్, ఏం కావాలన్నా అడగండి"

ఏం కావాలన్నా?...ఏదైనా?.. ఓకే...

"సరే, నేను కొంచెం రెస్ట్ తీసుకొని వస్తా. మరి తరువాత నా 'కంఫర్ట్' సంగతేంటి?"

"తప్పకుండా మీరు చూస్తారుగా. మళ్ళీ కలుస్తా "

* * * * *

నేను లేచి తయారయ్యేసరికి కాల్ గాడు హాలు సోఫాలో కూర్చొని ఉన్నాడు. నన్ను చూడగానే లేచి,

"మీ కోసం కారు రెడీ సార్, మీ కావలిసిన 'కంఫర్ట్ ' కూడా రెడీ. ఏం చేద్దామంటారు?"

వెనక ఎవరో చిన్నగా నవ్వినట్టనిపిస్తే, గిరుక్కున తిరిగి చూశా.

మన పురాణాల్లో అప్సరసలు, మన మిస్ వరల్డ్, యూనివర్సులు నా ఎదురుగా ఉన్న సుందరాంగుల ముందు దిగదుడుపే. అసలు ప్రకృతిలో అంత అందం సాధ్యమేనా? నేను దేశ, విదేశాలు తిరిగాను కాని, అసలు ఇలాంటి అద్భుతమైన భామలు ఊహకు కూడా తట్టలేదు, చూడలేదు.

నేను కాల్ గాడి దగ్గరికి వచ్చి అడిగా.

"చూడు కాల్. ఇవన్నీ ఎందుకు చేస్తున్నావ్? ఈ కార్లు, బంగళాలు, డబ్బులు, బ్యూటిఫుల్ లేడీస్...నాకేంటి? అసలు నేను స్వర్గం లోకి రావడమేమిటి? నా గురుంచి నీకు తెలియదా? లేదా చివర్లో ఏదైనా లొసుగుందా?"

"ఇక్కడ చివర ఏమీ లేదు సార్. ఇదే చివర. మీ గురుంచి అంతా తెలుసు. మీ బ్యాంకు ఉద్యోగం గురుంచి, మీ అక్కౌంట్ల గురుంచి, మీరెవరికి ఏం చేసారో, మీ చిన్నప్పటి బయోడేటా నుంచి మీరు పోయేదాక అన్నీ ఫైల్స్ లో ఉన్నాయి. ఇవన్నీ మీరు బతికున్నప్పుడు కావాలనుకున్నవే కదా. ఇక్కడ మీరు కోరుకున్నది, మీకు కావలిసినప్పుడు అడగండి. తెచ్చే భాద్యత నాది"

"అదే అడుగుతున్నా, ఎందుకని? నేనేమీ మహాత్ముడిని కాదు కదా, మామూలు మనిషిని కూడా కాను. మరి నాకేంటి ఈ స్వర్గ సుఖాలు?"

"అనుమానం వద్దు సార్. ఇవన్ని మీకోసమే, అన్నీ ఫ్రీ. ఇక్కడ మీరే కింగు. ఎలాంటి లొసుగులు లేవు. మీ ఇష్టమొచ్చినట్టు ఉండచ్చు, ఏదైనా చెయ్యచ్చు. పోలీస్ కేసులు, అలాంటివి ఏమీ ఉండవు. అసలు పోలీసులే లేరు."

"మరి...ఇక్కడ చట్టాలు, రూల్సు?"

"మీరు ఏది చెప్తే అదే చట్టం, అదే రూలు. మిమ్మల్ని అడిగేవాడెక్కడా వుండడు, మీకు ఎదురు లేదు. ఇది మీ స్వంత రాజ్యం అనుకోండి."

ఆలోచిస్తూ అడిగా " మరి ఇక్కడ ఇంకెవరూ లేరా? నేనొక్కడినేనా? స్వర్గం మొత్తం నేనొక్కడినే అంటే నమ్మలేకపోతున్నా"

"మీరొక్కరే కాదు సార్. ఇంకా చాలా మందున్నారు. బాగా పేరుమోసిన వాళ్ళు కూడా వున్నారు. ఇది మీరుండే ప్రదేశం. వాళ్ళు వేరే చోటున్నారు."

ఏంటో, అంతా గందరగోళంగా ఉంది. నాలాంటోడు ఇక్కడేంటి?....

"మళ్ళీ చివర్లో డబ్బులు కట్టండనో, ఏదైనా పని చేసిపెట్టండనో, కాంట్రాక్టు ఏమైనా వుందా?"

"చెప్పా కద సార్, ఇదే చివర. ఇంక ఏమీ లేదు. నేను అడగను, ఎలాంటి కాంట్రాక్టు లేదు"

కొద్దిగా తేరుకున్నా..సుందరాంగుల వైపు చూస్తూ అన్నా,

"కార్లో ఊరంతా తిరగాలి, క్లబ్బులకి వెళ్ళాలి, కాస్త 'ప్రైవసీ' కావాలి...ఆ, ఓ పదికోట్లు కావాలి"

"యస్ సార్, కార్లోకి వెళ్దాం పదండి"

ఆ సుందరాంగులు నలుగురూ నా దగ్గరికి వచ్చారు. నేను వాళ్ళ నడుం చుట్టూ చెయ్యి వేసి, నవ్వుతూ బయల్దేరాను.

* * * * *

ఆ రోజునుంచి, పగలు రాత్రి తేడా తెలీయలేదు. ఎక్కడెక్కడో తిరిగాను, ఏదైనా చేశాను. ఒకసారి ఎవరినో తుక్కు తుక్కుగా కొట్టాలనిపించిందని చెప్పా కాల్ గాడితో, వాడు వెంటనే ఎవర్నో పిలిచాడు. ఆ వచ్చినతను బ్యాంకు లోను కోసం వచ్చాడని, చెప్పాడు. అతన్ని చూస్తే అసహ్యం, కోపం కలిగింది. డబ్బులు అడుక్కునే వాడు నాదగ్గరేంటి. ఇష్టమొచ్చినట్టు తన్నా. నేను అలిసిపోయిన తరువాత అతెనెళ్ళిపోయాడు. 'పెద్ద వాళ్ళని ' కలవాలని చెప్పా. కాల్ గాడు ఎవరో కొంత మంది పెద్ద మనుషుల్ని తీసుకొచ్చాడు. అందులో సినిమా ప్రొడ్యూసర్లు, బిజినెస్ వాళ్ళు, రాజకీయ నాయకులు వున్నారు. అందరూ నాకు తెలిసిన వాళ్ళే. వాళ్ళు చావలేదు. కాల్ గాడే ఏదో మాయ చేసి వాళ్ళున్నట్టుగా తయారు చేశాడు. ఇష్టమొచ్చిన్నట్టు బూతులు తిట్టా వాళ్ళని, మొహం మీద డబ్బులు విసిరేశా. నా చుట్టూవున్న సుందరాంగులను వాళ్ళకు చూపించి, మళ్ళీ తిట్టా. కాల్ గాడిని అడిగి ఒక మషీన్ గన్ తీసుకొని అందరినీ ఎడా పెడా కాల్చేశా....వాళ్ళని మళ్ళీ బతికించమని చెప్పి, టార్చర్ చేసి మళ్ళీ చంపా.. ఎవ్వరూ తిరిగి ఏమీ అనలేదు.

కాల్ గాడిని అడిగా, ఏంటి వాళ్ళకు ఏమీ అవ్వట్లేదా అని?

అవ్వాలనుకుంటే, వాళ్ళ ఆర్తనాదాల్ని వినాలనుకుంటే వినొచ్చు అన్నాడు...వెరీ గుడ్. ఆ పని కూడా అయ్యింది...

ఇలా కొంత కాలం గడిచింది. నా వికృతానందానికి నా ఊహే లోటు. నేనేమడిగినా కాల్ గాడు చేశాడు. ఒకసారి వాడిని కూడా కొట్టా, అయినా ఏమీ అనలేదు వాడు. కావల్సింది చేశాడు, తెచ్చాడు.

ఇంకా కొంత కాలం గడిచింది. బోరు కొట్టేస్తోంది. ఎంత మందిని చంపుతా, ఎంత మంది భామలతో పడుకుంటా?

అన్నీ నేను కోరుకున్నట్టే జరుగుతున్నాయి. అన్నీ ముందే ప్లాన్ చేసినట్టు. ప్లాన్ చేసిందే కదా...నా ప్లాన్ నే, కాల్ గాడు పాటిస్తున్నాడు.. నా ఊహా శక్తి ఇంత తక్కువని ఇప్పటివరకు తెలియలేదు. నేను బతికున్నప్పుడైతే, 'పెద్ద వాళ్ళ ' డబ్బులు కొట్టేసినప్పుడో, మీ లాంటి చిన్న వాళ్ళని హింసించాలనుకున్నప్పుడో ఎగ్జైటింగ్ గా ఉండేది. ఏమయ్యేదో తెలిసేది కాదు, దొరక్కుండా తప్పించుకునే దారులు అలోచించాల్సి వచ్చేది. ఇక్కడా నాకు ముందే ఏం జరుగుతోందో తెలుసు. పోని అలా తెలీయకుండా చేద్దామంటే, ఇది నా రాజ్యం. చివరికి నేనే "ఇంక చాలు" అంటే నేనే విన్నర్ ని....

ఇంక ఉండబట్టలేక కాల్ గాడిని అడిగా,

"ఇక్కడ వేరే వాళ్ళున్నారన్నావ్ కదా. వాళ్ళని కలుద్దాం"

"కుదరదు సార్"

అలాంటి మాట వాడి దగ్గర నుంచి వినడం ఇదే మొదటి సారి.

"ఏం?" అడిగా కోపంగా. ఈ కులాసా జీవితం నాకు బాగా పొగరు తెప్పించింది. అయితే ఏంటి?

"ఎవరి ప్రాంతంలో వాళ్ళుంటారు సార్. కలవడం ఉండదు. ఒకళ్ళ ఇష్టాల్లోకి ఇంకొకళ్ళు వెళ్ళలేరు సార్. అలా వెళితే, తమ స్వంత ఇష్టానుసారం చేస్తారు వాళ్ళ రాజ్యంలో ఉన్నట్టు. అది మీకు నచ్చదు."

"వెరీ గుడ్. నాకు నచ్చదు. కరెక్ట్. అప్పుడు గొడవలవుతాయి, కొట్టుకుంటాము. అది కొత్తగా ఉంటుంది. అదే కదా నాక్కావల్సింది. ఏదైనా కొత్తగా చెయ్యాలి, ఎగ్జైటింగా వుండాలి. నా రాజ్యంలో పిచ్చి పట్టేస్తుంది నాకు ఇంకా ఎక్కువ కాలం వుంటే. అన్నీ చేసేశాను, చూసేశాను. ఇంకా ఏం చెయ్యాలి? తల బద్దలు కొట్టుకున్నా ఏమీ తట్టట్లా."

"పోనీ ఆ పని కూడా చెయ్యాలంటే చెప్పండి సార్, అరేంజ్ చేస్తా"

"ఏంటి?"

"తల బద్దలు కొట్టుకోవడం"

షాకయ్యా..

"మరి నేను చచ్చిపోతే? ఇవన్నీ పోతాయా?"

కాల్ గాడు నవ్వాడు "మీరు ఆల్రెడీ పోయారు సార్. మీ తల బద్దలు కొట్టుకుంటే, మళ్ళీ బతికిస్తాను. మళ్ళీ మీ రాజ్యంలో మీరుంటారు, ఎప్పట్లాగే మీ ఇష్టమొచ్చినట్టు చేసుకోవచ్చు. మీరు ఏ రకంగా చావాలనుకుంటే ఆ రకంగా చావచ్చు".

"అబ్బా, మళ్ళీ బతికి మళ్ళీ నా రాజ్యంలోనా? వేరే రాజ్యంలోకి వెళ్ళలేమా? నాకు బాగా పిచ్చెక్కిపోతుందయ్యా బాబు. చివరికి చావుకి కూడా రెడీ అయ్యాను"

"లేదు సార్. మీరు ఇక్కడే వుంటారు"

ఏమన్నాడు?

"ఇక్కడే వుంటానా? ఎక్కడికీ వెళ్ళనా? నరకానికి కూడా? పోని నరకాన్నే ఇక్కడికి తెప్పిచ్చు, ఏదో డిఫరెంటు గా వుంటుంది."

గట్టిగా నిట్టూర్చి అన్నాడు కాల్ గాడు.

"మీరుప్పుడున్నది అక్కడే సార్. అదే మీ రాజ్యం" !!

# SAT ACT PREP
## Score Guarantee Program

Y2 Academy — Action Achievement Advancement — 1995

New SAT — At least 270pt. Increase or Minimum 1500pt. (1600 Perfect)

ACT — At least 6pt. Increase or Minimum 33pt. (36 Perfect)

### Y2 Academy Ellicott City Perfect Scores
- Mae Abdullah (Atholton High)
  Perfect Score in SAT English 800
- Mayur Krishna (Centennial High)
  Perfect Score in SAT Math 800
- Michelle Munn (Long Reach High)
  Perfect Score in ACT English 36

### 2017 Fall Semester
SAT Course : October 21, 2017 - March 8, 2017
ACT Course : October 21, 2017 - April 13, 2018

### 2017 Winter Semester
SAT Course : December 23, 2017 - March 8, 2017
ACT Course : December23, 2017 - April 13, 2018

### Y2 Academy Students 1500 (and above) in SAT
Mae Abdullah (Atholton High)
Mayur Krishna (Centennial High)
Chae Rin (Atholton High)
Chaitanya Murali (Centennial High)

### Y2 Students 1450 (and above) in SAT
Kiran Yarlagadda (Centennial High)
Soomin Cho (Atholton High)
Balaji Kodali (Centennial High)
Justin (Marriotts Ridge)

8659 Baltimore National Pike, Ellicott City, MD 21043 ellicottcity@y2academy.com | 443.574.5249 | www.y2academy.com



Primatech Solutions Inc
Success Comes with Connectivity

**Primatech Solutions Inc.**

6152 Golden Bell Way, Columbia MD 21045
Phone: (516) 850 8949
www.primatechna.com
Contact: anitha@primatechna.com



CVATax
Comilang & Varghese Associate

301-910-6876

**CVATax**

Comilang & Varghese Associates
Tax Preparation
*Federal & State Returns*
www.cvatax.com



CURIE LEARNING
learning with the leader ...

- Pre-K , Kindergarten and Grade-1 Enrichment Program
- Grades 2-12 Enrichment Program
- Grades 2-12 Advanced Program
- PSAT / SAT / ACT / CO-GAT Courses
- English Writing Program

www.curielearning.com

3240 Corporate Ct C,
**Ellicott City**, MD 21042
Phone : (443) 325-5298

13202 Executive Park Terrace,
**Germantown**, MD 20874
Phone : (443) 325-5298



yuva DANCE ACADEMY

- ✓ Bollywood Fusion
- ✓ Kathak Classical
- ✓ Bollywood Zumba
- ✓ Garba

**YUVA Dance Academy**

3240 Corporate Ct Suite E, Ellicott City, MD 21042
Phone: 410 236 4567 | 571 499 8645
http://www.yuvadanceacademy.com

# Our Proud Sponsors


Greater
Montessori School

8866 Columbia 100 Pkwy, Columbia, MD 21045
**Phone:** (443) 741-2337
**Email:** info@greatermontessori.com
http://greatermontessori.com/

K C Accounting & Tax Services
Madhavilatha Chintalapati, CPA
9372 Paragon Way, Owings Mills MD 21117
Ph. (410) 988-7408 | Fax. (410) 558-6393
KC
ACCOUNTING
& TAX SERVICES
ITIN - Certified Acceptance Agent
Authorized IRS e-file Provider

RELIS LLC
INFORMATION MANAGEMENT
- IT Staffing
- Software Development
- Application Maintenance
- QA Testing
- Software Re-Engineering
- IT Training

**RELIS LLC Information Management**
301 Maple Ave West, Suite 220, Vienna, VA 22180
Phone: 703-635-7779 | Fax: 240-482-8345
Email: contact@relis-llc.com

# నల్లధనం తెల్లబోయిందా?

(డీమానిటైజేషన్ సందర్భంలో రాసిన కవిత)

కోడి కూతతో....కొత్త రోజు తెల్లారుతుంది....
మోడి కూతతో....పాత నోటు తెల్లారిపోయింది...

ఎదురుచూశాం కటకటాల ముందు బారులుతీరే నల్ల కుబేరుల కోసం...
ఎదురుగా చూస్తున్నాం...ATM వరసల్లో సామాన్యుల కోపం...

కంచికి చేరని కథలు అవినీతిపరుల ప్రయోగాలు..
ఎప్పటికి మారును బీదల యోగాలు...

ఆహా ఓహో అన్న సెలెబ్రిటీల ట్వీట్లు...
తెలుసునా వారికి జన సామాన్యపు పాట్లు...

చిన్న నోటు పోయి పెద్ద నోటు వచ్చె డాం డాం డాం...
చిన్న వెతలు పోయి పెద్ద వాతలు తేలె రాం రాం రాం...

చిల్లర లేక చిందర వందర చిన్న వ్యాపారులు....
చిల్లర తో కొట్టి పబ్బం గడుపుకుంటున్న పెద్ద వ్యూహకారులు...

దొంగలు కూడా దోచుకోవడానికి డబ్బు లేని పరిస్థితికి మెచ్చుకోవాలా...
కొత్త నోట్ల కట్టలు దాచుకోవడానికి పాట్లు పడే వారి స్థితికి నొచ్చుకోవాలా...

కొత్త సంవత్సరపు ఆశల చూపులు హస్తిన వైపు...
ఇకనైనా మారునా సామాన్యుడి హస్త రేఖల రూపు...

ధనికుల భాగ్యం 'జన్ ధన్' పాలు...
అభాగ్యుడి చెవిలో ఎప్పటిలాగే పూలు...

అవినీతి రహిత భారత దేశం...అప్పుడే తిప్పేది సామాన్యుడు మీసం..
అప్పటివరకూ ఈ బాధలు సశేషం...అంతకు మించి లేదు విశేషం...

- చెరుకూరి రాజశేఖర్

# సంకురాత్రోయ్ .. సంబరాలోయ్

పండుగల ద్వారా తెలుగు సంస్కృతిని చాటిచెప్పే అవకాశాన్ని TAM ఎప్పుడూ అంది పుచ్చుకుంటుంది. దీనిలో భాగంగా ఇంటిల్లిపాదీ ఎంతో ఇష్టంగా జరుపుకునే మూడు రోజుల పండుగ "సంక్రాంతి" మహోత్సవాన్ని మేరీలాండ్ లోని తెలుగు వారందరినీ ఆహ్వానించి TAM ఘనంగా జరిపింది. వర్షపు హోరుతో వాతావరణం ఏ మాత్రం సహకరించకపోయినా దాదాపు 200 మంది తెలుగు వారు పాల్గొనగా, పిల్లా పాపలు ఉత్సాహంతో నిండిన వాతావరణంలో ఆనందంగా గడిపి తమ చిన్ననాటి జ్ఞాపకాలు పంచుకుని ఆనందంగా గడిపారు.

మంగళ స్తోత్రాలతో సంక్రాంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. మహిళామణులు ముగ్గుల పోటీల్లో పాల్గొని నయనానందకరమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. చిన్న పిల్లలకు భోగి పళ్ళు పోసి పెద్దలందరూ ఆశీర్వచనాలు అందజేశారు.

TAM అధ్యక్షులు సుబ్బు శిస్ట మాట్లాడుతూ..చిన్నప్పుడు సంక్రాంతి పండుగను కుటుంబసభ్యులందరూ ఎంత ఉత్సాహంగా జరుపుకునే వారో జ్ఞాపకాలు తెలియజేశారు. అమెరికాలో తెలుగు దనాన్ని మర్చిపోకుండా TAM సంస్థ ద్వారా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించే అవకాశం కలగడం చాలా ఆనందంగా ఉందని, ఇలాగే ప్రతి సంవత్సరం మేరీలాండ్‌లోని తెలుగు వారందరూ కలిసి సరదాగా పండుగను జరుపుకోవాలని అభిలషించారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన TAM కార్యవర్గ సభ్యులకు, సాంస్కృతిక విభాగ సభ్యులకు, ఇతర TAM సభ్యులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

పారడైజ్ ఇండియన్ కుజీన్ వారి సౌజన్యంతో పిండి వంటలతో కూడిన రుచికరమైన భోజనం అందరినీ అలరించింది. అనంతరం పురుషులకు, మహిళలకు, చిన్న పిల్లలకు విడివిడిగా ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.






TAM




స్వాగతం!
TAM
సుస్వాగతం!!
Telugu Association of Maryland





# Our Proud Sponsors

## KIDDIE ACADEMY®
**EDUCATIONAL CHILD CARE**

**Mamatha Dasari**
9845 Greenbelt Rd, Lanham, MD 20706
Phone: 240-241-4925 | Cell: 443-765-8382
http://KiddieAcademy.com/lanham

## AGISOL LLC
AGILE SOLUTIONS

8115 Maple Lawn Blvd Suite 350
Fulton, MD 20759
Phone: 301-775-2780
**Email**: Satyachalasani@agisol-llc.com



# తరుణి .. మరో తరానికి కారిణి

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం - March 8, 2017**

మనిషి ఎంతగా ఎదిగినా...ఒక ఇంతికి బిడ్డే ! ఒక పడతి జీవితకాల ప్రయాసకు వికాస రూపమే !

తరం దాటి మరో తరం అవతరించాలంటే అది స్త్రీ మూర్తి వల్లే సాధ్యం.

నేడు మగవాడు లేకుండా బిడ్డలు పుట్టే రోజులు వచ్చాయి..కానీ ఆడది గర్భ దానం చేయందే ఆ పని సంభవం కాదు.

ఆడబిడ్డనయినా, మగబిడ్డనయినా ఈ లోకం లోకి తెచ్చేది ఒక మగువ. మగువకి ఇవ్వడమే తెలుసు...జన్మ అయినా...ప్రేమ అయినా...

అటువంటి మమతను పంచే మణిరూపాలను రోజూ పూజించినా తక్కువే అయినా వారికి ఒక రోజు ప్రత్యేకంగా కేటాయించి పండుగలా జరుపుకోవడం...ఈ హడావిడి జీవితాల్లో మంచి విషయమే.

TAM మహిళా సభ్యుల ఆధ్వర్యంలో మార్చి 5, 2017 న "పారడైజ్ ఇండియన్ కుజీన్" వేదికగా "ప్రపంచ మహిళా దినోత్సవం" వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

దాదాపు 100 మంది వరకు మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యురాలు శ్రీమతి కాంచన గారు స్త్రీ యొక్క ఔన్నత్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా చైతన్యవంతమైన మహిళలెందర్నో కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

ఎప్పుడూ కుటుంబం, ఉద్యోగం, ఇతర బాధ్యతల్లో తలమునకలుగా ఉండే మహిళలు ఈ రోజు కొన్ని గంటలు ఆటవిడుపుగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేశారు. ఈ సందర్భంగా కొందరి మధ్య కొత్త స్నేహం వెల్లివిరిసింది. సహృద్భావ వాతావరణంలో ఈ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా గడిచింది. "అంత్యాక్షరి" లో పాల్గొని మునుపటి అల్లరి రోజులను గుర్తుచేసుకున్నారు. వరలక్ష్మి మరియు సృజన గార్లు శ్రావ్యమైన గాత్రంతో పాటలు పాడి అందరినీ అలరించారు. TAM మహిళా కార్యవర్గ సభ్యులు ఆటల పోటీలు నిర్వహించి అందరినీ ఉత్తేజితుల్ని చేశారు. సంగీతపు జోరులో హుషారుగా ఆడి పాడి కొద్ది సేపు ఆనందడోలికల్లో మునిగి తేలారు. ఫలహారం మరియు తేనీరు సేవించిన అనంతరం నిర్వహించిన ఆటల పోటీల్లో మహిళలకు బహుమతులు అందజేశారు.

చివరిగా TAM మహిళా కార్యవర్గ సభ్యులను ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కొనియాడి, ప్రతి సంవత్సరం ఇలా ఆనందంగా జరుపుకోవాలని తమ అభిప్రాయం వ్యక్త పరిచారు.



**నడక నేర్పిన తల్లి...ప్రేమను పంచే చెల్లి...**

**నేను నీ సొంతమనే ఇల్లాలు...అమ్మై మళ్ళీ పుట్టే కూతురు**

**ఎవ్వరూ తీర్చుకోలేని రుణాలు**

**వందనమమ్మా మీకు మహిళలు !!**




**"హెయిర్ నాటింగ్"** ఆట

ఉదయ, స్వాతి - మొదటి బహుమతి

లక్ష్మి భాగవతుల - రెండో బహుమతి

**"చీరియో స్ట్రా నెక్లెస్"** ఆట

స్వప్న పంజుగల - మొదటి బహుమతి

రమ్య అల్లూరి - రెండో బహుమతి




EXIT

# బహుబమస్తు .. బహామాస్




TAM కుటుంబ సభ్యుడు ప్రసాద్ గణపనేని గారు తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల సమేతంగా ఏడు రోజుల పాటు బహామాస్ యాత్రకు వెళ్ళి వచ్చారు. ఈ సందర్భంగా ఆ యాత్ర విశేషాలు వారిని అడిగి తెలుసుకుని అవి పాఠకులకు, క్రూజ్ (పడవ / నౌక) ప్రయాణం చేసే ఆశక్తి ఉన్న వారికి ఉపయోగపడవచ్చని అందిస్తున్నాము. చదివి ఆనందించండి.

బహామాస్ అంటే దాదాపు 700 పైగా చిన్న చితకా ద్వీపాల సముదాయం. దీన్ని అధికారికంగా "కామన్ వెల్త్ ఆఫ్ బహామాస్" అంటారు. ఎప్పటి నుండో క్రూజ్ ప్రయాణం చేయాలన్న నా కోరిక తీర్చుకునే సమయం వచ్చేసరికి ఎంతో ఆనందంగా, ఉత్సుకతగా అనిపించింది. దీని కోసం ఆరు నెలల ముందు నుండే ప్రణాళిక వేశాం అంటే మీరు ఆశ్చర్యపోవచ్చు. కానీ వెళ్ళింది మా కుటుంబం ఒక్కరమే కాదు. నేను అమెరికా వచ్చినప్పటి నుండి పరిచయం అయిన ముఖ్యమైన మిత్రులు, కొంత మంది బంధువుల కుటుంబాలు కలిపి మొత్తం 18 మంది కుటుంబాలకు చెందిన 100 మంది సభ్యులు ఈ ప్రయాణంలో భాగం. బాహుబలి తీయడానికి రాజమౌళి ఎంత కష్టపడ్డాడో తెలియదు కానీ...అమెరికా లోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 100 మందిమి కలిసి చేసిన ఈ మహా యాత్ర సాకారం కోసం మేము చాలా కష్టపడ్డాం.

**ఖర్చు:** ముందుగా ప్లాన్ చేసుకుంటే టిక్కెట్ తక్కువ ధరకు లభించే అవకాశం ఉంటుంది. రూము, తిన్నంత భోజనం టిక్కెట్టు ధరలో భాగమే. స్పెషల్ ఆర్డర్ చేసే భోజనం, అక్కడ చేసే షాపింగ్ మొదలైన వాటికి విడిగా కట్టుకోవలసి ఉంటుంది. క్రూజ్ ఎక్కగానే ప్రతి ఒక్కరికీ ఒక "యాక్సెస్ కార్డు" ఇవ్వడం జరుగుతుంది. అది ముందుగానే మన దగ్గర తీసుకున్న క్రెడిట్ కార్డుకు అనుసంధానం చేయబడుతుంది. ఇక క్రూజ్‌లో ఏ షాపింగ్ చేసినా ఆ యాక్సెస్ కార్డు గీకడమే ! నొప్పిలేకుండా ఖర్చు చెయ్యొచ్చు (యాత్ర ముగిశాక నొప్పులు గురించి ఆలోచించవచ్చు అనుకోండి). మాకు ప్రతి ఒక్కరికీ దాదాపు $700 టిక్కెట్ ఖరీదు, ఇంకా క్రూజ్‌లో జరిపిన షాపింగ్ కోసం మరో $2000 వెరసి ముగ్గురు కుటుంబసభ్యులకు 7 రోజులకు $6000 వరకు ఖర్చు అయ్యింది. ఇంకా ఎక్కువ షాపింగ్ చేసే వారికి ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది.

క్రూజ్‌లో కూడా ఫ్లైట్‌లో లాగానే ప్రతి ఒక్కరికీ రెండు పెద్ద సూట్‌కేస్‌లు, ఒక చిన్న సూట్‌కేస్‌ను అనుమతిస్తారు. మనం తీసుకున్న టిక్కెట్టు ను బట్టి మనకు రూం కేటాయిస్తారు. ఇందులో సింగిల్, డబుల్, సూట్..ఇలా రక రకాల తరగతులు ఉంటాయి. మాకు ఇచ్చిన సింగిల్ రూములో TV, లాకర్, కబోర్డ్, ఫ్రిడ్జ్, ఒక ఇద్దరు పడుకోవడానికి మంచం, ఇంకొక సోఫా (దీన్ని మంచం గా ఉపయోగించుకోవచ్చు), అటాచ్ అయి ఉన్న బాత్రూం ఉన్నాయి. రూము నుండి బయటకు అద్దాల విండో నుండి సముద్రం ఎప్పుడూ కనపడుతుంది. అవసరం లేనప్పుడు, రాత్రి పూట పడుకునే ముందు కర్టెన్స్ వేసి ఉంచవచ్చు. అప్పుడు సముద్రం మధ్యలో ఉన్న భావనే ఉండదు.

క్రూజ్‌లోకి వెళ్లిన వెంటనే మన ఫోన్‌లు ఏరోప్లేన్ మోడ్ (Aeroplane Mode) లో పెట్టాలి. లేదంటే మనకి దారి పొడవునా ఇంటర్నేషనల్ రోమింగ్ పడుతుంది. అత్యవసరం అనుకున్నప్పుడే వాడుకోవడం మంచిది. మనం మధ్యలో ఎక్కడన్నా ద్వీపాల్లో దిగినప్పుడు మళ్ళీ U.S పరిధిలోకి వస్తుంది. అప్పుడు మళ్ళీ డాటా, కాల్స్ ఉపయోగించుకోవచ్చు.




నాగప్రసాద్ గారి కుటుంబ సభ్యులు



సముద్ర దర్శనం



కిటికీ నుండి సముద్ర దర్శనం

**మొదటి రోజు:** నవంబర్ 7న సరిగ్గా మధ్యహ్నం 12:30 కు మేము మేరీలాండ్‌లోని బాల్టిమోర్ పోర్ట్‌లో "కార్నివాల్ ప్రైడ్ క్రూజ్" లో ప్రయాణం మొదలు పెట్టాము. ప్రయాణికులు అందరూ ఒకేసారి ఎక్కడానికి ప్రయత్నిస్తే కష్టం కాబట్టి అందరికీ ఒక 30 నిముషాల టైం స్లాట్‌లలో టైం కేటాయిస్తారు. క్రూజ్‌లో మొత్తం పది అంతస్తులు ఉన్నాయి. ఇది కాక కింది భాగంలో నీటి లోపలగా ఉండే మూడు అంతస్తులు సిబ్బంది ఉండటానికి, ఇతర అవసరాలకు కేటాయింపబడ్డాయి. ఈ క్రూజ్‌లో దాదాపుగా 1100 మంది ప్రయాణికులు ఉంటే దానికి సమానంగా ఇంకో 1100 మంది సిబ్బంది ఉండటం గమనార్హం. ఈ సిబ్బందిలో ప్రతి నలుగురిలో ఒకరు భారతీయులు కనపడటం కద్దు. భారతీయులు ముఖ్యంగా వంట వారిగా, సెక్యూరిటీ స్టాఫ్‌గా, డాక్టర్లుగా సేవలు అందిస్తున్నారు. ప్రయాణీకుల్లో దాదాపు 25 శాతం మంది భారతీయులు ఉన్నట్లుగా నాకు అనిపించింది. మిగిలిన వారిలో అన్ని జాతుల వారు ఉన్నారు.

మొదటి రోజు కొద్దిగా క్రూజ్ ప్రయాణం లో ఉయ్యాల ఊగిన భావనలో ఉన్నాము. అది మెల్లమెల్లగా అలవాటు అయ్యింది. ఇక యాత్ర కి వెళ్ళబోయే ముందు సముద్ర ప్రయాణం పడని వారి కోసం (sea-sickness) కొన్ని మాత్రలు తీసుకెళ్ళడం మంచిది. కొంత మందికి అవసరం పడొచ్చు. చిన్న చిన్న ఇబ్బందులన్నింటికి టాబ్లెట్లు అక్కడ ఉన్న మెడికల్ రూం లో ఉచితంగానే లభిస్తాయి. ఇక ఏదయినా ఇబ్బంది వస్తే వెంటనే స్పందించే డాక్టర్లు ఉంటారు. వాటికి చార్జీలు అదనం. అయినా అంత అవసరం సగటు ప్రయాణికుడికి రాకపోవచ్చు. క్రూజ్ ప్రయాణం ఎక్కువగా తీరం వెంబడి సాగుతుంది. దీని వల్ల ఏదయినా వాతావరణం అనుకూలించకపోయినా, ఇంకేమయినా ఇబ్బంది వచ్చినా తీరానికి చేరడానికి పెద్ద సమయం పట్టకుండా అన్నమాట. దీని వల్ల ప్రయాణం దూరం పెరిగినా..భద్రత ఎక్కువగా ఉంటుంది.

**విశేషాలు:** షాపింగ్ మాల్స్, స్విమ్మింగ్ పూల్స్, రకరకాల భోజనం వేడిగా వడ్డించే హోటళ్ళు, డాన్స్ క్లబ్బులు, రకరకాల కళాకారుల ప్రదర్శనలు.. సాంబ, జుంబా లాంటి రకరకాల నృత్యాలు, ఆసుపత్రులు, వ్యాయామ శాలలు, కాసినోలు, స్పా, ఆట స్థలాలు, పిల్లలకు వాటర్ పార్కులు మొదలైన హంగులతో ఈ క్రూజ్ ఒక మినీ పట్టణాన్ని తలపిస్తుంది. చుట్టూ ఉన్న నీటిని గమనించకుండా, కొద్దిపాటి కుదుపులు (అలల వల్ల) మినహాయిస్తే మన ఊరిలో ఉన్నట్లే ఉంటుంది.

అప్పటికప్పుడు "ఫ్లాష్ సేల్స్" అని ఎక్కువ డిస్కౌంట్స్ పెట్టి రకరకాల వస్తువులు అమ్ముతూ ఉంటారు. ఇవి దారి పొడుగునా సాగుతూనే ఉంటాయి. ఎవరివయినా పుట్టినరోజు ఉంటే వారి పేర్లు పెద్ద స్క్రీన్ మీద డిస్ప్లే పెట్టి సర్ప్రైజ్ విషెస్ తెలియజేస్తారు. ఇక తిండి విషయానికి వస్తే తిన్నవారికి తిన్నంత. దాదాపు రోజులో ఒక 18 గంటల పాటు హోటళ్ళు పని చేస్తూనే ఉంటాయి. భోజనాల్లో కూడా చెప్పలేనన్ని రకాలు. ఇండియన్, అమెరికన్, చైనీస్, మెక్సికన్, కరీబియన్, ఇటాలియన్, జపనీస్.. ఇలా ఒకటేమిటి..అన్ని రకాల తిండి దొరుకుతుంది. ఇవి కాక స్పెషల్ ఆర్డర్స్ ఇచ్చి ప్రత్యేకంగా తయారు చేయించుకోవచ్చు. అటువంటి వాటికి అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అతిగా తింటే సముద్ర ప్రయాణంలో అజీర్తి చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి మన శరీరానికి సరిపడే ఆహారం తీసుకుంటే మంచిది. ఎంత తిన్నా...తెలియకుండా క్రూజ్‌లో మైళ్ళకు మైళ్ళు నడిచేస్తాం కాబట్టి పెద్దగా ఇబ్బంది లేదు. ఒక తాగే నీరు మాత్రం కొంచెం ఉప్పగా ఉన్నట్లు అనిపిస్తాయి. కొంచెం ఖర్చు చేస్తే మినరల్ వాటర్ కూడా కొనుక్కుని తాగవచ్చు. ఇక పొగరాయుళ్ళకి పై అంతస్తులో ప్రత్యేక విభాగాలు ఉంటాయి. అక్కడికి వెళ్ళి ఎంచక్కా సిగరెట్లు ఊదెయ్యొచ్చు. ఇంకా కాసినోల్లో కూడా సిగరెట్లు అనుమతిస్తారు. ఇక మందు బాబుల కోసం రకరకాల డ్రింక్స్ కి కొదవే లేదు. కాకపోతే అన్నింటికీ విడిగా డబ్బులు చెల్లించాల్సిందేనండోయ్ !



రూం లోపలి భాగం

ఒక రెండు రాత్రులు ప్రత్యేకంగా ప్రొఫెషనల్ నైట్స్ ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగా ఫొటో సెషన్లు నడుస్తాయి. అక్కడ రకరకాల స్టూడియోలు ఉంటాయి. మనం చక్కగా మంచి డ్రెస్స్ వేసుకుని ఉంటే రకరకాల ఫొటోగ్రాఫర్లు మన దగ్గరికి వచ్చి ఫొటోలు తీసి వెళ్తూ ఉంటారు. కొద్ది సేపటి తర్వాత అవి డిస్ప్లేలో పెడతారు. మనకు నచ్చితే అవి కొనుక్కోవచ్చు. ఒక A4 సైజు ఫొటో ధర దాదాపు 20 డాలర్లు ఉంటుంది.

**మొదటి మజిలీ** (Day-3-Morning TO Day-3-Evening): బహామాస్ అంటే ద్వీప సముదాయం అని ముందే చెప్పుకున్నాం కదా.. మూడవ రోజు ఉదయానికి పోర్ట్ కనవెరాల్ (**PORT CANAVERAL**) చేరుకున్నాం. ఇది ఫ్లోరిడాకి అతి దగ్గరగా ఉండే పోర్ట్. ప్రతి పోర్ట్‌కు చేరే ముందు అక్కడ ఏమేమి విశేషాలు ఉంటాయో క్రూజ్‌లో ముందుగానే డిస్ప్లే చేస్తారు. అందులో మనం విజిట్ చేయదల్చుకున్నవి ముందుగానే ఎంచుకోవచ్చు. దీని వల్ల పోర్ట్‌కు చేరాక సమయం ఆదా అవుతుంది. ఇది మన రూములో ఉన్న TV నుండి చేసుకోవచ్చు. అలా ఎంచుకున్న ఆప్షన్స్ మన యాక్సెస్ కార్డ్ కి యాడ్ చేస్తారు. ప్రతి దానికి ప్రత్యేక ధర ఉంటుంది. ఇక పోర్ట్‌లో దిగగానే అక్కడ రకరకాల బస్సులు లేదా దగ్గరలో ఉన్న పట్టణానికి తీసుకెళ్ళడానికి చిన్న క్రూజ్‌లు ఉంటాయి. ముందుగానే మనం ఎంచుకున్న ఆప్షన్స్ ని బట్టి మనం ఆ బస్సులో లేదా క్రూజ్‌లో ఎక్కవచ్చు. అందులో వెళ్ళి ఆయా ప్రదేశాల్లో ఉన్న విశేషాలు చూసి మళ్ళీ నిర్ణీత సమయానికి "కార్నివాల్ ప్రైడ్ క్రూజ్" కి చేరుకుంటాం. అక్కడ లోకల్ ప్రయాణానికి ముందుగానే క్రూజ్‌తో ఒప్పందాలు ఉంటాయి. ఆయా ప్రదేశాల్లో ఏమయినా కొనుక్కోవాలంటే మన యాక్సెస్ కార్డులు వాడుకోవచ్చు. PORT CANAVERAL కి దెగ్గరగా కొకోవ (KOKOA) బీచ్ బాగా ప్రసిద్ధి చెందింది. మేము అక్కడికి వెళ్ళి వచ్చాము. ఇక్కడ చెప్పుకోదగ్గవి కెన్నెడీ స్పేస్ సెంటర్, ఎయిర్ బోట్ టూర్, ఎడ్వెంచర్ థీం పార్క్, వాల్ట్ డిస్నీ మాజిక్ కింగ్‌డం, సీ వరల్డ్ మొదలైనవన్నీ ఉన్నాయి. మనకు ఉన్న సమయాన్ని బట్టి తగినవి ఎంచుకోవచ్చు. PORT CANAVERAL లో దాదాపు 6 గంటలు ఉన్నాక క్రూజ్ మళ్ళీ తిరిగి ప్రయాణం మొదలు పెట్టింది.



**పోర్ట్ కనవెరల్ (PORT CANAVERAL)**

**రెండవ మజిలీ** (Day-4-Morning - Day-4-Night): 4 వ రోజు ఉదయానికి నసావు (**NASSAU**) చేరాం. NASSAU బహామాస్ కి ప్రధాన కేంద్రం (capital). అది 24 మైళ్ళ పొడవూ, 7 మైళ్ళ వెడల్పు కల ద్వీపం. అక్కడ దిగాక బస్సులో ప్రయాణం చేస్తూ పెద్ద పెద్ద ఫ్లై ఓవర్లు, పార్లమెంటు భవనం, ప్రైం మినిస్టర్ బంగళా, విశాలమైన విడిది ఇళ్ళు.. అన్ని చూడటం అద్భుతంగా అనిపించింది. అక్కడి ప్రదేశాలను వర్ణిస్తూ ఉండే కొన్ని టీ షర్టులు, కీ చైన్లు, ఇతర వస్తువులు గుర్తుగా షాపింగ్ కూడా చేశాము. NASSAU లో ముఖ్యంగా చెప్పుకోదగ్గవి NASSAU టూర్, ప్రైవేట్ బీచ్ లు, ప్రైవేట్ ఐలాండ్స్, ఎడ్వెంచర్ స్పోర్ట్స్, ఫారెస్ట్ ట్రిప్ మొదలైనవి. మనకి ఉన్న సమయంలో అన్ని చూడలేము కాబట్టి మనకి బాగా నచ్చినవి ఒకటి లేదా రెండు సమయాన్ని బట్టి పాకేజీ కొనుక్కోవాలి. NASAAU లో దాదాపు 10 గంటలు ఉన్నాము. అక్కడి నుండి ఫ్రీపోర్ట్ (**FREEPORT**) కు బయలుదేరాము. అప్పుడే నాలుగు రోజులు అయిపొయ్యాయా అనిపించింది. సాధారణంగా సముద్రంలోని ఉష్ణోగ్రత నేల మీద కంటే కొద్దిగా తక్కువ ఉంటుంది. మొత్తానికి దారి పొడవునా వాతావరణం ఎంతో అనుకూలంగా ఉంది.




నస్సావు ( NASSAU )

**మూడవ మజిలీ** (Day-5-Afternoon - Day-5-Night): 5 వ రోజు మధ్యాహ్నానికి చివరి మజిలీగా FREEPORT కు చేరాం. FREEPORT లో షాపింగ్ కూడా చేశాం. ఇక్కడ ముఖ్యంగా FREEPORT టూర్... బైక్, బీచ్, డాల్ఫిన్ ఎడ్వెంచర్ స్పోర్ట్స్, స్కూబా డైవింగ్ ఉంటాయి. అక్కడి నుండి బయలుదేరి ఏడవ రోజు ఉదయానికి యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకుని తిరిగి బాల్టిమోర్ చేరాము. ఇంటికి వచ్చిన ఒక రోజు వరకూ క్రూజ్ మూడ్‌లోనే ఉండి కొంచం ఊగుతున్నట్లే ఉంటుంది. ఈ ప్రపంచంలోకి రావడానికి కనీసం ఒక రోజైనా పడుతుంది.

ఎంటీ..ఇదంతా చదవగానే మీకు కూడా ఎప్పుడెప్పుడు క్రూజ్ లో ప్రయాణం చేద్దామా అనిపిస్తుందా? అయితే ఇంకెందుకు ఆలశ్యం...ప్లాను మొదలు పెట్టండి.





ఫ్రీపోర్ట్ (FREEPORT)

రచన: రాజశేఖర్ చెరుకూరి / సహకారం: నాగప్రసాద్ గణపనేని

# దీన జన సేవ

శ్రీ శివ విష్ణు ఆలయం వారి ఆధ్వర్యంలో ప్రతి నెలా రెండవ శనివారం పేదలకు మరియు వృద్ధులకు ఆహార దానం జరుపబడుతుంది. ఈ సేవలో భాగమయ్యే గొప్ప అవకాశం మార్చి 11, 2017 న TAM సభ్యులకు కలిగింది. TAM ప్రెసిడెంట్ సుబ్బు శిస్ట, ఫౌండర్ ప్రెసిడెంట్ కూకట్ల శ్రీనివాస్ మరియు ఇతర TAM ముఖ్య సభ్యులందరూ మమేకమై అతి తక్కువ సమయంలో కొన్ని వందల మందికి సరిపడా ఆహార పదార్థాలను తయారు చేసి రవాణాకు సౌలభ్యంగా ప్యాకింగ్ చేశారు. ఈ ఆహార పదార్థాలను వాషింగ్టన్ DC లోని సామాజిక సేవా సంస్థ అయిన మార్తా టేబుల్ సంస్థ నిర్వహించు అభాగ్యుల ఆశ్రమంలో పంచడం జరిగింది. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందించబడే ఈ సహాయంలో తమ వంతు పాత్ర నిర్వహించే అవకాశం రావడం TAM సభ్యులు తమ అదృష్టంగా భావించారు. ముందు ముందు కూడా మరిన్ని సార్లు ఈ సేవ చేసే మహత్కార్యంలో పాల్గొనాలని సభ్యులందరూ భావించారు. అవసరంలో ఉన్న వారికి పట్టెడన్నం పెట్టడానికి సాయం చేసిన మనసుతో TAM సభ్యులందరూ ప్రశాంత వదనంతో ఆలయ ప్రాంగణం వీడారు.




Ziploc



443-420-7131

Science Cosmos

LICENSED AFTER SCHOOL CARE
STEAM PROGRAMS (6+ Years)

howard-east@sciencecosmos.com | | www.sciencecosmos.com/howard
www.facebook.com/howard.east.167
8480 Baltimore National Pike, #311 Normandy Shopping Center,
Ellicott City MD 21043

Paradise BIRYANI POINTE

**Paradise Biryani Pointe**
6400 Baltimore National Pike
Catonsville, MD 21228
**Phone**: 410-747-0080

**Job Guaranteed QA Training**

BvENJ Technologies

- ✓ $500 Only
- ✓ Job Guaranteed
- ✓ QA Training Manual
- ✓ Automation (QTP)
- ✓ Selenium
- ✓ Mobile Testing

**BvenJ Technologies**
Class Room Training in Owings Mills and Ellicott City
Phone: (703) 786-6886
http://www.bvenjtechnologies.com

https://www.facebook.com/cakewalaus/
9050 Baltimore National Pike, Ste 108, Ellicott City, MD 21043
(410) 418-4387 | | (410) 418-4548

Cake Wala

CAKES, PASTRIES, PUFFS.. and MORE..

Apsara day spa

ALL IN ONE BEAUTY NEEDS

(410) 744-4600
Info@ApsaraDaySpa.com
https://www.facebook.com/apsaradayspa/

**Phone**: (410) 531-8070

FREETOWN
ANIMAL HOSPITAL

**Hickory Ridge Village Center**, 6470
**Freetown Rd** # 240, **Columbia**, **MD** 21044
www.freetownanimalhospital.com

# ఉల్లాసంగా ఉత్సాహంగా.. ఉగాది శ్రీరామనవమి వేడుకలు

TAM ఉగాది శ్రీరామనవమి వేడుకలు April 15, 2017న ఈలానూర్ రూస్వెల్ట్ హైస్కూల్‌లో ఘనంగా జరిగాయి. మునుపెన్నడూ లేని విధంగా ముఖ్య వేదిక మీద సీతారాముల కళ్యాణం నిర్వహించి TAM కొత్త ఒరవడి సృష్టించింది. కమనీయమైన కళ్యాణాన్ని కనులారా వీక్షించిన సభికులు ఆనంద పారవశ్యం పొందారు. వేడుకలకు వచ్చిన వారందరు రుచికరమైన వడపప్పు, పానకం, ప్రసాదం సేవించారు.

చిన్నారుల ఆట పాటలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. శ్రీకృష్ణతులాభారం, కృష్ణుని జీవిత ఘట్టాలతో కూడిన కార్యక్రమంలో భాగంగా చిన్నారి కృష్ణుడి వేషధారులందరూ సభికులను అలరించారు.

2010 ఆసియన్ క్రీడల్లో భాగంగా చైనాలో జరిగిన పోటీల్లో భారత దేశానికి పతకం సాధించిన అవని పంచల్ స్కేటింగ్ విన్యాసాలు సభికులను ఆశ్చర్యచకితులను చేశాయి.

ఈ కార్యక్రమ విశిష్ట అతిథి అయిన ప్రముఖ కమెడియన్ ఆలీ తన చక్కిలిగింతల మాటలతో ప్రేక్షకులకు గిలిగింతలు పెట్టారు. TAM సాంస్కృతిక సభ్యులు రచించిన "కాటమరాయుడు" మరియు "బాహుబలి" స్కిట్‌లలో ఆలి గారు భాగమవ్వగా అవి కార్యక్రమానికే హైలెట్‌గా నిలిచాయి. ఈ విన్యాసాలకు తోడు ప్రముఖ గాయనీ గాయకులు ఉష, రఘు కుంచె, ప్రసాద్ సింహాద్రి గార్లు ఆలపించిన కమనీయమైన గీతాలు, ఫాస్ట్ బీట్‌లు అందరినీ రంజింపజేశాయి.

TAM వారు స్థానికులను గుర్తించే సంస్కృతిలో భాగంగా అనన్య పెనుగొండ, శ్రియ బసవరాజు, అదితి భవరాజు, కార్తీక్ జయంతి మొదలగు గాయనీ గాయకులకు పాడే అవకాశం కల్పించి ప్రోత్సాహం అందించారు. పారడైజ్ ఇండియన్ కుజీన్ వారి సౌజన్యంతో అందించిన పసందైన తెలుగు వంటకాలు అందరికీ చిన్ననాటి పండుగ రుచులు గుర్తు చేశాయి.

TAM అధ్యక్షులు శ్రీ సుబ్బు శిస్ట మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ఇంత గొప్పగా జరగడానికి సహకారం అందించిన స్పాన్సర్లందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం సాఫల్యం కావడానికి ఎన్నో రోజుల నుండి ఎంతో సమయం వెచ్చించి కష్టపడిన TAM కుటుంబ సభ్యులందరినీ మనస్ఫూర్తిగా కొనియాడారు. మళ్ళీ ఒక మంచి కార్యక్రమంతో కలుద్దామని కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు తెలియజేశారు.




Telugu






Telugu


TAM


TAM






IMG_2810.JPG (1647 x 1098)


Telugu


స్వాగతం!!












Telugu Association of Maryland







# వివాహేతరం



**– అంతర్వాహిని**

"Hello This is Tim Porter, your new Manager...", శిరీషకు షేక్ హేండ్ ఇస్తూ చెప్పాడు, టిమ్ పోర్టర్. ఒక మేనేజర్ తన టీమ్ మెంబర్ క్యూబ్‌కి వచ్చి తనను తాను పరిచయం చేసుకోవడం కొత్తగా అనిపించింది, శిరీషకి. ఇంకొక విషయం కూడా ఆమెకి చాలా ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ అనిపించింది. టిమ్ పోర్టర్ అచ్చు టామ్ క్రూజ్‌లా ఉన్నాడు. టామ్ క్రూజ్ అంటే పడి చస్తుంది, శిరీష.

ఒకప్పుడు పవన్ కళ్యాణ్ అంటే కూడా ఇలాగే పడి చచ్చేది. శ్రీను అచ్చు పవన్ కళ్యాణ్‌లా ఉండేవాడు. అందుకే కాలేజీ రోజుల్లో శ్రీనుకి దగ్గరయింది, శిరీష. కులాలు వేరవడం వల్ల వాళ్ళిద్దరిళ్లల్లోనూ పెళ్లికి ఒప్పుకోలేదు. ఈలోపు శ్రీనుకి అమెరికా అవకాశం వచ్చింది. శిరీష ఏమయినా పాత సినిమా హీరోయినా, శ్రీను విదేశాలకు వెళిపోతే, కన్నీళ్లతో ఎదురు చూడడానికి! శ్రీను వాళ్లింటికే వెళ్లి శ్రీనుని నిలదీసి అడిగింది, పెళ్లి చేసుకుంటావా ఛస్తావా అని! శ్రీను వాళ్లింట్లోవాళ్లు బెదిరిపోయి వీళ్ల పెళ్లి చేసేసారు.

టిమ్ పోర్టర్ రూపమే కాదు, పనితీరు కూడా గొప్పగానే ఉంది. ఆఫీసులో అందరూ టిమ్ పోర్టర్ గురించే మాట్లాడుతున్నారు. శిరీష కూడా మునుపటికంటే పని మీద ఎక్కువ శ్రద్ధ పెడుతోంది. టిమ్ పోర్టర్ ఏ పని ఇచ్చినా, ముందుగానే submit చేసేస్తోంది.

ఒకప్పుడు శ్రీను ఏ పని చెప్పినా, ఇలాగే తు.చ. తప్పకుండా చేసేసేది. ఎన్నో సేవలు చేసింది శిరీష శ్రీనుకి! కానీ శ్రీను ఎంత స్వార్థపరుడు! తన గురించి తానే తప్ప శిరీష గురించి పట్టించుకునేవాడు కాదు! శిరీషకి Macys లో బట్టలు కొనుక్కోవాలని ఉండేది. శ్రీను ఆమెను వాల్‌మార్ట్‌కి తీసుకెళ్లేవాడు. శిరీషకి starbucks లో కాఫీ తాగాలని ఉండేది. శ్రీను ఇంట్లో ఆమెతోనే కాఫీ పెట్టించి, తనే ముందు తాగేవాడు. కూరగాయలు సైతం, వంటలు ముందు గానే ప్లాన్ చేసుకుని తీసుకోవాలనేవాడు. ఒక్క కూరగాయ కుళ్లినా వీరంగం వేసేవాడు. "డాలరే కదా అనుకోకూడదు, ఇదే డాలర్‌కి ఇండియాలో బిరియానీ తినొచ్చు", అనేవాడు. విసిగిపోయింది శిరీష. శ్రీను ఇంత పిసినారని, ఇంత స్వార్థపరుడనీ తనకి కాలేజీ రోజుల్లో తెలీనే తెలీదు! తను ఇలాగే ఇంట్లో కూర్చుని శ్రీనుకి సేవలు చేస్తూ ఉండిపోయిందంటే తన ఖరీదైన కోర్కెలు కాదు కదా, తన చిన్న చిన్న కోర్కెలు కూడా తీర్చుకోలేదని ఆమెకి అర్థమయింది. అందుకే పట్టుదలతో ప్రయత్నించి ఉద్యోగం తెచ్చుకుంది. ఆ తర్వాత ఇద్దరు పిల్లలు పుట్టినా, పని చేయడం మానలేదు శిరీష.

కానీ ఇంతకుముందు ఏ మేనేజర్‌కీ ఇంత శ్రద్ధగా ఆమె పని చేసి పెట్టలేదు. ఆ విషయం ఆమెకు అర్థమవుతూనే ఉంది. బాగా పని చేస్తే, ఆఫీసులో గొప్ప పేరు వస్తే, మంచిదే కదా అనుకుంది. అయినా, టిమ్ పోర్టర్ అంటే ఆఫీసులో తనొక్కదానికే కాదు, అందరికీ ఇష్టమే!

శ్రీను అంటే కూడా ఇలాగే అందరికీ చాలా ఇష్టం. కానీ శిరీషకే, కొద్ది కొద్దిగా అతనంటే ప్రేమ తగ్గిపోయింది. పిల్లలు పుట్టిన తర్వాత శిరీషకి ఇంట్లో పని బాగా ఎక్కువయింది. శ్రీనుకేమో ఖర్చులెక్కువయ్యాయి. ఆమె అతనికి డాలరియ్యదు. అతనేమో ఆమెకి సాయం చెయ్యడు. శ్రీను ఆఫీసు నుంచి ఇంటికొచ్చి ఇక రిలాక్సయ్యేవాడు. అదే ఆఫీసు నుంచి ఇంటికొచ్చిన శిరీష చంటిపిల్లలతో సతమతమయ్యేది. ఇంటి ఖర్చులకి డబ్బులివ్వమని శ్రీను ఆమెను కుదిరినప్పుడల్లా వేధించేవాడు. పనిలో తనకి సాయం చెయ్యట్లేదని వీలున్నప్పుడల్లా ఆమె శ్రీనుని దెప్పిపొడిచేది.

శ్రీను కూడా బాగా విసిగిపోయాడు. తను మగవాడు! వంట వండి గిన్నెలు కడగడం, పిల్లల చీమిడి తుడిచి డైపర్లు మార్చడం, ఇవన్నీ తను చేస్తాడా ఏంటి! శిరీష తను సంపాదించే డబ్బులతో తనక్కావల్సినవన్నీ విచ్చలవిడిగా కొనుక్కుని, మిగతా డబ్బులతో పొలాలు స్థలాలు కూడబెట్టుకుని, తనకంటే ఎక్కువ ఆస్తిపరురాలైపోయింది. ఇంటి ఖర్చులు పంచుకోమని అడగడంలో తప్పేంటి? ఎవరి వాదన వారిది, ఎవరి వేదన వారిది! వారి పోట్లాటలు మాత్రం పెరిగి పెరిగీ, మెల్లగా మాటలు తగ్గిపోయాయి.

ఆ రోజు టిమ్ పోర్టర్ ఆఫీసుకి రాలేదు. శిరీషకు గుండెల్లో రాయి పడింది. Viral fever అట. మళ్లీ ఆఫీసుకి ఎప్పుడొస్తాడో ఏమో! శిరీషకి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఇదేమిటిది? తనెందుకు ఇంతలా బాధపడిపోతోంది? ఎప్పుడే మేనేజర్ రాకపోయినా ఎగిరి గంతేసి పండగ చేసుకునేది, ఇప్పుడెందుకిలా అయిపోతోంది? టిమ్ పోర్టర్ రాలేదనే బాధ, అతను రానందుకు తను బాధపడుతున్నాననే బాధ, రెండూ కలిసి, ఆమె తట్టుకోలేకపోయింది.. రెస్ట్‌రూమ్‌కి వెళ్లి వెక్కి వెక్కి ఏడ్చింది. భగవంతుడా, తనకే దుస్థితి ఎలా దాపురించింది? ఈ టిమ్ పోర్టర్ తన మనసులోకి ఎప్పుడు ప్రవేశించాడు?! తను శ్రీనునే ప్రేమిస్తూ ఉండి వుంటే తనకిప్పుడీగతి పట్టేది కాదు కదా!! అయినా తను శ్రీనుకి కావాలని దూరమయిందా ఏంటి? అది అలా జరిగిపోయిందంతే! అప్పట్లో జాబ్‌మార్కెట్ బాగా లేక శ్రీను కొత్త ప్రాజెక్ట్ తక్కువ జీతానికే ఒప్పుకోవాల్సి వచ్చింది. అందుకే ఆ రోజు చాలా అసంతృప్తిగా ఉన్నాడు..

"ఇంటి ఖర్చులకి సగం డబ్బులివ్వు." కోపంగా అన్నాడు శ్రీను.

"నేనివ్వను. ఏం ఎందుకివ్వాలి? నీ భార్యాబిడ్డలని పోషించే బాధ్యత నీకు లేదా??" అంతే కోపంగా జవాబిచ్చింది శిరీష.

"నువ్వు కూడా సంపాదిస్తున్నప్పుడు, నువ్వు కూడా ఖర్చులు పంచుకోవాలి!"

"నేను సంపాదిస్తున్నది, నువ్వు నాకు కావల్సినవేవీ కొనిపెట్టవు కాబట్టి. నన్ను విసిగించకు. నేనెప్పటికీ నీకు నా డబ్బులివ్వను."

"ఏం? ఎందుకివ్వవు? ఎలా ఇవ్వవో నేనూ చూస్తాను!"

"ఏం చూస్తావు? నాకు ఇంటి పనులలో సహాయం చేయడం మానేస్తావా? లేక పిల్లల విషయంలో సాయం చేయడం మానేస్తావా? నువ్వు ఏమైనా బాధ్యత తీసుకుంటున్నావా అసలు? నీవల్ల నాకేం ఉపయోగముంది? ఏం చేస్తున్నావు నువ్వు నాకసలు??" రెట్టించి అడిగింది శిరీష.

"నేను నీతో పడుకోవట్లా?!" కసిగా గొణుక్కున్నాడు శ్రీను.

"ఏమన్నావ్!" శిరీష ఊగిపోయింది.

అనకూడని మాట నోరు దాటిపోయిందని వెంటనే గ్రహించుకున్నాడు శ్రీను. కానీ ఇప్పుడిక చెయ్యగలిగింది ఏమీ లేదు. శిరీషకామాట వినపడిపోయింది.

"నేనేమన్లేదు." తలొంచుకుని బయటకు వెళ్లబోయాడు.

"నీ బెడ్రూంలో నువ్వే ఉండు, ఇకనుంచి." ఆమె సర్రున బయటకు వెళ్లిపోయింది.

ఆరోజు నుంచీ భార్యాభర్తలిద్దరూ ఒకే ఇంట్లో ఉన్నా వేరు వేరుగా బ్రతుకుతున్నారు. ఇప్పటికి మూడేళ్లయింది. ఒకరి గదిలో ఒకరుండరు. ఒకరి మనసులో ఒకరు లేరు.

టిమ్ పోర్టర్ ఆఫీసులో చేరినప్పటి నుంచీ శిరీష శ్రీను పై ఎక్కువ చిరాకుపడుతోంది. శ్రీనుకి ఇదంతా ఏమీ తెలీదు. ఎప్పుడూ ఉండేదే కదా, అనుకున్నాడు. శిరీషకు మాత్రం తను ఒక పద్మవ్యూహంలో చిక్కుకుపోయినట్లు అనిపిస్తోంది. ఆమె మనసు ఆమె మాట వినటం లేదు. ప్రతి రోజూ టిమ్ పోర్టర్ రాకకై ఆమె మనసు ఎదురుచూస్తోంది. అతనితో మాట్లాడుతుంటే ఆమె హృదయం ఉప్పొంగిపోతోంది. అతను రాకపోతే ఆమె గుండె పిండవుతోంది. ఒకప్పుడు ఇవే భావాలు శ్రీనుపై కలిగినప్పుడు, అతన్ని పెళ్లి చేసుకుంది. ఇప్పుడేం చేస్తుంది? టిమ్ పోర్టర్‌కి భార్య, నలుగురు పిల్లలు! ఛీ, ఛీ, ఏమాలోచిస్తుంది తను?! ఎంత దిగజారిపోయింది తను?! తన భావాలను టిమ్ పోర్టర్ పసిగడితే ఇంకేమయినా ఉందా! తన పరువుంటుందా?!

ఈ ఆపద నుంచి బయటపడే మార్గం కనిపించట్లేదు, శిరీషకి. టిమ్ పోర్టర్‌ని కలవడం, అతనితో మాట్లాడ్డం తగ్గించుకోవాలనుకుంది కానీ, ఒకే ఆఫీసులో ఉన్నప్పుడు కలిసి పని చెయ్యక తప్పదు కదా! పోనీ తను ఈ ఆఫీసులో పని మానేస్తే?

ఇంటికొచ్చి శ్రీనుని చూస్తుంటే శిరీషకి జాలి కలుగుతోంది! ఏమాటకామాటే చెప్పాలి, శ్రీను అచ్చంగా శ్రీరామచంద్రుడే!

ఆఫీసులో రిలీజ్ పనులు నడుస్తున్నాయి. ఆ పని వత్తిడి వల్ల శిరీషకి ఇంకేమీ ఆలోచించే తీరిక లేకపోయింది. రిలీజ్ పూర్తయిన రెండో రోజున తన కొలీగ్ హడావిడిగా వచ్చి చెప్పాడు,

"శిరీష! టిమ్ పోర్టర్ జాబ్ మానేసి వెళిపోతున్నాడు!"

"ఏం, ఎందుకు?!!" కంగారుగా అడిగింది శిరీష.

"రిలీజ్ సమయంలోని Extra hoursని Client approve చెయ్యలేదు. వాళ్లకిక తనవసరం లేదనుకుని టిమ్ పోర్టర్ వెళ్లిపోతున్నాడు."

శిరీష కిటికీ దగ్గరకి పరుగెత్తింది. పార్కింగ్ లాట్ వైపు చూసింది. టిమ్ పోర్టర్ నడుచుకుంటూ తన కార్ దగ్గరికి వెళుతున్నాడు. ఆమె కళ్లు జలపాతాలయ్యాయి. ఇవే ఆఖరి చూపులు... తన అనురాగానికి ఇది అంతం. అతనికి తెలియని తన అనురాగం... టిమ్ పోర్టర్ కార్ రివర్సు చేసుకుని వెళ్లిపోయాడు. తను ఎప్పుడైనా తదేకంగా అతని కళ్లల్లోకి చూసి మాట్లాడినప్పుడు, అతను గ్రహించుకుని ఉండడా?! హు... ఇప్పుడిక అది అప్రస్తుతం. శిరీష నవ్వుకుంది. మరలా ఏడ్చుకుంది. అంత వేదనలోనూ, ఆమె గుండెలమీంచి దిగిపోయిన పెద్ద బరువు ఆమెకు ఉపశమనం కలిగిస్తూనే ఉంది. అప్పుడే ఆమె ఒక నిశ్చయానికి వచ్చింది.

కొన్ని నెలలు గడిచాయి. శిరీషకి ఆఫీసులో అంతా ఇదివరకట్లా అయిపోయింది. ఇప్పుడిక ఆమె ప్రశాంతంగా పని చేసుకుంటోంది. ఇంట్లో శ్రీనుపై చిర్రుబుర్రులాడడం తగ్గించింది. కుదిరితే అప్పుడప్పుడు కొంచెం ప్రేమగా కూడా మాట్లాడుతోంది.. శ్రీనుకి ఆమె ప్రవర్తన అర్థం కాలేదు. ఈ ప్రశాంతత వెనకాల ఏమి తుఫాను ఉందో అని భయపడుతున్నాడు.

ఆరోజు వాళ్ల పన్నెండవ పెళ్లిరోజు. గత కొన్నేళ్లుగా లేనిది, శిరీష ఆ రోజు పాయసం వండింది. శ్రీను బెట్టు చేసినా, గుడికి లాక్కుపోయింది. ఏమిటో ఈ వింత, అన్నిటికీ మానసికంగా సిద్ధమైపోయాడు శ్రీను. పిల్లలు నిద్రపోయాక, శ్రీను గదికి వెళ్లింది శిరీష. ఆశ్చర్యపోయి నోరెళ్లబెట్టాడు, శ్రీను. "నన్ను ఇంటి ఖర్చులకి డబ్బులడక్కు, నేనివ్వను!" శ్రీనుని మీదకి లాక్కుంటూ చెప్పింది. ఉక్కిరిబిక్కిరవ్వడం శ్రీను వంతయ్యింది.

TRISTAR REALTY, INC.

*Venkat Gurram*
*Realtor®*
*Cell: 765-702-4695*
*Office: 410-740-1050*
*Fax: 410-740-1051*
*Email: rvgurram@gmail.com*
*www.Mytristar.com*



OpenBox SOLUTIONS, INC.

2890 Carpenter Road, Suite# 2000
Ann Arbor, MI 48108
**Phone:** 734-975-1313
hr@OpenBoxSolutions.com
http://www.openboxsolutions.com

kw KELLERWILLIAMS. INTEGRITY
3290 North Ridge Rd, Ste. 150, Ellicott City, MD 21043

**Kiran Kumar**
REALTOR®

Office: 443-574-1600
Cell: 410-979-0856 • Fax: 443-574-1696
Email: kiran0506@yahoo.com

Each Office is Independently Owned and Operated



GODAVARI
*Truly South Indian*

**Godavari**
9011 Gaither Rd,Gaithersburg, MD 20877
**Phone**: 301-977-8600
**Email**: md@godavarius.com

Telligen Tech
Information Technology Services

- ✓ Data Warehousing
- ✓ Application Development
- ✓ Project Management
- ✓ Business Intelligence
- ✓ Identity and Access Management

**Telligen Tech**
2740 Airport Drive, Suite 190, Columbus OH 43219
Phone: (614) 934-1554 | Fax : (614) 934-1001
http://www.telligentech.com

AGISOL LLC
AGILE SOLUTIONS

8115 Maple Lawn Blvd Suite 350
Fulton, MD 20759
Phone: 301-775-2780
**Email**: Satyachalasani@agisol-llc.com


Call: 443 620 DECO
SS EVENT DECORS
Affordability | Sensational | Eye-Popping Décor
Balloon, Fabric & Flower
Decorations for any Event
Contact us at : sseventdecors@gmail.com
BIRTHDAY PARTIES
BABY SHOWERS
KIDS PARTIES
ANNIVERSARIES
WEDDINGS
BRIDAL SHOWERS
RECEPTIONS
COMMUNITY EVENTS


BEST BRAINS
ABACUS ✦ MATH ✦ ENGLISH ✦ GK
Abacus
Maths
English
G.K
ROCKVILLE
301-744-0000
ELLICOTT CITY
410-698-1700
AS LOW AS $79 per month
GERMANTOWN
301-540-3330
OWINGS MILLS
410-324-3000
https://www.bestbrains.com


ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE
ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE


PerigonSoft
✓ IT Staffing
✓ Software Development
✓ Application Maintenance
✓ QA Testing
✓ Software Re-Engineering
✓ IT Training
PerigonSoft
10440 Little Patuxent Parkway, Suite 500, Columbia, MD 21044, USA
Phone: 410-864-8488 | Fax: 866-708-1242
Email: info@perigonsoft.com


TRIGINT SOLUTIONS
✓ IT Consulting
✓ Business Process Mgmt.
✓ IT Training
✓ Quality Assurance
TRIGINT Solutions
22D Montgomery Village Ave, Gaithersburg, MD 20879
Office: (240) 654-5757 | Fax: (410) 649-5261
Email : info@trigintsolutions.com
www.trigintsolutions.com


Phone: (301) 474-9600
BUSINESSINTEGRA
TOGETHER » IT IS DONE
6550 Rock Spring Dr #600,
Bethesda, MD 20817
www.businessintegra.com

# అమ్మ

నాలుకపై నడయాడే తొలి పలుకు అమ్మ

కనుపాపకు కనిపించే తొలి మూర్తి అమ్మ

షరతులు వర్తించని ప్రేమకు రూపం అమ్మ

అలుపనేది లేని అవిశ్రాంత శ్రామికురాలు అమ్మ

మన బాగోగులే తన భోగాలుగా జీవించేది అమ్మ

మన విజయాలకి తొలి తప్పెట అమ్మ

**అమ్మంటేనే కమ్మదనం...ఇది నిజం..అనుదినం..**

HAPPY MOTHER's DAY

- చెరుకూరి రాజశేఖర్

# దండాలయ్యా ..ఉండ్రాళ్లయ్యా...

బొజ్జ గణపయ్య అంటే పిల్లలకీ పెద్దలకీ ఎంతో ప్రీతి. ఉండ్రాళ్ళు, కుడుములు, పాయసం వగైరాలతో పిల్లలకు నోరూరిస్తే...విఘ్నాలను దూరం చేసే మహిమగా పెద్దలకు గోచరిస్తాడు. ఇక ఇంటిల్లిపాదినీ ఆనందింపచేసే ఈ పండుగ వేడుకలో భాగంగా..తమ చిట్టి చేతులతో మట్టి వినాయకుడిని తయారు చేసే ఉత్సాహవంతమైన కార్యక్రమం TAM వారు తలపెట్టారు. గత రెండు సంవత్సరాలుగా దిగ్విజయంగా జరుపుతున్న ఈ కార్యక్రమం ఈ యేడాది కూడా మేరీలాండ్ లోని రెండు ప్రాంతాల్లో (గ్రైతర్స్ బర్గ్, ఎల్లికాట్ సిటి) జరపడం జరిగింది. ఎప్పటిలాగే చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం ఆసాంతం ఆస్వాదించారు. ఇండియా నుంచి వచ్చిన కొంత మంది అమ్మమ్మలు, తాతయ్యలు కూడా ఈ కార్యక్రమంలో తమ మనవళ్ళు, మనవరాళ్ళతో ఉత్సాహంగా పాల్గొని TAM వారి ఏర్పాట్లను మెచ్చుకున్నారు. దాదాపు 150 మంది పిల్లలు పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన వారిలో ముఖ్యులు అనిత ముత్తోజు, మురళి బచ్చు, శ్రీనివాస్ పిగిలం, శ్రీనివాస్ సామినేని, కృష్ణ కూకట్ల, వంశి గంధం మరియు TAM ప్రెసిడెంట్ సుబ్బు శిస్ట. ఈ కార్యక్రమానికి వేదికను TAM ఫౌండర్ శ్రీనివాస్ కూకట్ల సమకూర్చారు.
















TAM
స్వాగతం!
సుస్వాగతం!!
Maryland





PASS
THE
GLITTER!






Play






# TAM వేసవి సందడి

ఉరుకులు...పరుగులు...పిల్లలను స్కూలుకు పంపే హడావిడీ...పెద్దలు ఆఫీసులకు వెళ్ళే బిజీలో ఎప్పుడూ "శుభం" కార్డు లేకుండా సాగే జీవితంలో ఒక "ఇంటర్వెల్" లాగా TAM వారు తలపెట్టిన సమ్మర్ పిక్నిక్ అందరినీ అలరించింది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సాగిన ఈ పిక్నిక్‌లో పసందైన విందుతో పాటు, ఆట పాటల వినోదం కూడా తోడవడంతో కార్యక్రమం ఆద్యంతం హుషారుగా సాగింది. తెలుగింటి రుచులకు పెట్టింది పేరయిన TAM సంబరాలు ఈసారి కూడా TAM సభ్యులకు నోరూరించే పసందైన వంటకాలు రుచి చూపించాయి. ఈ సందర్భంగా జరిపిన ఆటల పోటీల్లో చిన్నారులకు, మహిళలకు, పురుషులకు విడివిడిగా బహుమతులు అందజేశారు.

ఈ పిక్నిక్‌లో ఇంకొక ముఖ్య భాగం TAM ప్రెసిడెంట్ మరియు కోశాధికారి పదవులకు జరిగిన ఎన్నికలు. TAM 3వ ప్రెసిడెంట్ గా ఎన్నికవడానికి అనిత ముత్తోజు మరియు సురేష్ గెడ పోటీ పడగా సురేష్ గెడ విజయం సాధించారు. వీరు 2017-18 సంవత్సర కాలానికి గాను TAM ప్రెసిడెంట్ గా కొనసాగుతారు. ఇక కోశాధికారి పదవికి జానకి భోగినేని మరియు నాగరాజు కృష్ణ పోటీ పడగా నాగరాజు కృష్ణ విజయం సాధించారు. వీరు 2017-19 కాలానికి గాను కోశాధికారిగా కొనసాగుతారు. ఈ ఎన్నికలు అత్యంత సహృద్భావ వాతావరణంలో జరగడం TAM లోని సభ్యుల స్నేహానికి అద్దం పడుతుంది.

ఇక 2017-18 సంవత్సరానికి గాను TAM వైస్ ప్రెసిడెంట్ గా నాగప్రసాద్ గణపనేని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2017-19 సంవత్సర కాలానికి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా కళ్యాణి సుంకిరెడ్డి, సామినేని శ్రీనివాస్, రాజశేఖర్ యరమల, మరియు రాకేష్ మాధవ్ ఎన్నికయ్యారు.





**ఎడమ వైపు నుండి:** నాగరాజు కృష్ణ, జానకి భోగినేని, సురేష్ గెడ, అనిత ముత్తోజు




వోటర్లకు సూచనలిస్తున్న ఎన్నికల అధికారి కిరణ్ తాళ్ళూరి









కుటుంబ సమేతంగా తరలి వచ్చిన TAM సభ్యులు



బిర్యానీ, నాటు కోడి, ఉలవచారు, పచ్చళ్ళు, పొడులు, జిలేబి...ఒకటేమిటి...ఏది వెతికినా అది తప్పక కలదు..











# కాజు కత్లి

- నూకల కొండల్



**కావలసిన పదార్థాలు:**

1 కప్పు జీడిపప్పు (60 గ్రాములు)
అర కప్పు పంచదార (100 గ్రాములు)
5 టీ స్పూన్స్ నీళ్ళు
1 టీ స్పూన్ నెయ్యి

**తయారు చేయు విధానం:**

1. గ్రైండర్‌లో జీడిపప్పు వేసి గ్రైండ్ చెయ్యండి. పేస్ట్ లాగా అవ్వకుండా చూడండి. పొడర్ లాగా అయ్యేట్లు చూడండి.
2. నాన్ స్టిక్ పాన్‌లో నీటిని ఉంచి అందులో తక్కువ వేడి మీద పంచదార కరిగించండి.
3. పంచదార మొత్తం కరిగే వరకు నీటిని తిప్పండి.
4. పంచదార పాకంలో జీడిపప్పు పొడర్ వేసి తక్కువ మంటలో ఉంచి తిప్పండి.












5. అలా కలియ తిప్పుతూ గట్టి పేస్ట్ లాగా అయ్యే వరకూ ఉంచండి.

6. నెయ్యి, లేదా వెన్న రాసిన ప్లేట్ మీద ఆ పేస్ట్ ను అప్పడాల కర్రతో వత్తండి. అలా మీకు కావలసిన మందంలో వచ్చే వరకు వత్తండి. అలా వత్తిన తరువాత పూర్తిగా ఆరనివ్వండి

7. ఒక పదునైన కత్తితో మీకు కావలసిన పరిమాణంలో, కావలసిన రూపంలో కోసుకోండి.

8. అలా కట్ చేసిన తర్వాత కత్తికి కొంచెం వెన్న రాసి మీరు కోసిన వాటిని విడదీయండి.













రుచికరమైన "కాజు కత్లీ" సిద్ధం !!


మరొక పసందైన వంటతో మళ్ళీ కలుద్దాం !! అంతవరకూ సెలవు....

.. మీ నూకల కొండల్

# TAM Patrika CROSSWORD

Please send your answers to tampatrika@tamaryland.org with-in 30 days after the release date of TAM Patrika.

- Answers received after 30-days of TAM Patrika release will not be considered.
- Participants must be of Telugu origin residing in Maryland, USA.
- Please encourage your kids to work on this.
- First 3 winners will be given a 10-dollar gift card each.
- Answers, Winners names, and names of all people who have correctly answered will be announced in the next edition of TAM Patrika.
- Who ever sends the correct answers earlier to the above mentioned email address will be considered as winners.
- If no one answers all the questions correctly, winners will be decided based on most number of correct answers.
- TAM Patrika reserves the rights to select the winners.
- Any questions related to this can be sent to **tampatrika@tamaryland.org.**




**ACROSS:**

1. Big Boss Telugu Season-1 Runner Up (6)
4. Perfect (5)
5.A legendary creature (6)
7. Not Real (5)
10. Group of Singers (5)
11. Block (4)
12. Favor (4)

**DOWN:**

1. German automobile manufacturer (4)
2. Kind of Football (5)
3. Indian National Language (5)
6. Persea americana (7)
10. Short Note (4)
8. Enthusiastic (7)
9. Google Mobile OS (7)

# Our Proud Sponsors

PACE
COMPUTER SOLUTIONS

- ✓ Oracle Applications Consulting
- ✓ SOA/BPM/Integration
- ✓ Enterprise Portal
- ✓ Information Management
- ✓ PeopleSoft Upgrade
- ✓ Health IT

## PACE Computer Solutions, Inc

10500 Little Patuxent Pkwy, Suite # 310, Columbia, MD 21044
**Phone**: (443) 539-0290
**Fax** : (443) 539-0292
**Email**: info.us@pace-solutionsinc.com

SOFTRAMS

**SOFTRAMS, LLC**
www.softrams.com

- ➢ Portals
- ➢ Data Analytics
- ➢ Big Data Intake & Mining
- ➢ Analytics & App Development
- ➢ SOA & Systems Integration
- ➢ BPM

161 Fort Evans Road NE, Suite # 205, **Leesburg, VA** 20176
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

2520 Lord Baltimore Dr. Suite #H, **Windsor Mill, MD** 21244
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

POLAR

- ✓ Strategic Solutions
- ✓ Digital Technologies
- ✓ Business Intelligence
- ✓ Quality Assurance
- ✓ Staff Augmentation
- ✓ BPO Services

**POLAR IT**

6095 Marshalee Drive, Suite 250
Elkridge, MD 21075
Tel: (410)-981-9981
Fax: (410)-540-9909
E-mail: contactus@polarits.com

Estate Home Realty

estatehome.realty@gmail.com
240-200-4009

PMP Easy.com

46838 Willowood Pl, Sterling, VA 20165
**Phone:** (571) 488-1520
**Email:** MyPMP@PMPEASY.com
http://www.pmpeasy.com

Streams Inc

❖Consulting
❖Recruitment
❖Placement

100 West Road, Suite 300
Towson MD 21204
(410)929-7087 (Main)
(410)988-3207 (Fax)

Children's Manor
MONTESSORI SCHOOL

4465 Montgomery Rd, Ellicott City, MD 21043
**Phone:** (410) 461-6070
**Email:** ellicottcity@childrensmanor.com
http://www.childrensmanor.com/ellicottcity/

ENTMatrix, Inc.

3448 Ellicott Centre Dr., Suite # 204,
Ellicott City, MD 21043
**Phone:** (410) 881-0455
**Email:** hr@entmatrix.com
http://www.entmatrix.com

**Soma Barman,** Realtor
9251 Baltimore National Pike, Suite D
Ellicott City, MD 21042
Phone: 410-465-6900
Fax: 410-465-6922



THE BOB LUCIDO TEAM
of Keller Williams Integrity
INTEGRITY. KNOWLEDGE. RESULTS.

MATHNASIUM
The Math Learning Center

3290 Pine Orchard Ln, Ellicott City, MD 21042
**Phone:** 443-863-MATH (6284)
**Email:** ellicottcity@mathnasium.com
http://www.mathnasium.com/ellicottcity

# EXECUTIVE COMMITTEE - CHAIRS


Rajasekhar Cherukuri
TAM Patrika


Archana Kathi
Cultural


Bhagath Yarlagadda
Food Committee


Sombabu Mullapudi
Membership


Srini Dama
TAM Creative IT


Sainath Bandari
Event Management


Kishore Korrapati
Sports


Kiran Talluri
Election


Swathi Ranga
Social Media


Anitha Muthoju
Womens Forum


Madhavi Kaipa
Financial Audit


Shyamala Tirunagari
Hospitality


Sujatha Srinivas
Decoration


Srinivas Potu
Spiritual


Apparao Pathuri
Telugu Literature


Smitha Bodepudi
Kids Activities


Vamshi Gandham
Photography


Harish Kukatla
By-laws


Harsha Peramaneni
Volunteer Services


Srinadh Kandru
Facility Services


Kondal Nookala
Community Services


Vamshi Ingu
Transportation


Vijay Aluru
Awards Committee


Haritha Chintapally
Womens Sports

# EXECUTIVE COMMITTEE
## Co-Chairs



**Ravi Kopparapu**
TAM Patrika



**Srini Pigilam**
Cultural



**Bharath Reddy Vatti**
Food Committee



**Kiran Kumar Chandra**
Event Management



**Mrudula Mallina**
Womens Sports



**Ramarao Tulluri**
Sports



**Hari Kothurthi**
Election



**Srujana Nadella**
Decoration



**Ram Sista**
Volunteer Services



**Srini Tirumalasetti**
Finance Audit




**Ravi Dasari**
Community Services



**Bindu Tadivaka**
Social Media



**Rajasekhar Gudla**
Social Media



**Baby Reddy Seelam**
Hospitality



**Shafi Syed**
Awards Committee

# రచనలకు ఆహ్వానము

TAM పత్రిక గత సంచిక మీరు చదివి ఆనందించారు అని ఆశిస్తున్నాము (http://www.tamaryland.org/tam-patrika-details.html).

TAM పత్రిక ప్రతి మూడు నెలలకు ఒకసారి వెలువడుతుంది. ఔత్సాహిక రచయితలు, రచయిత్రులు మీ కలం కదిపి మీ ఆలోచనలు పంచుకోవడానికి TAM పత్రికను వేదిక చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

మీకు వ్రాసే అలవాటు వున్నా..వ్రాయాలని మనసులో కోరిక వున్నా..TAM పత్రిక మిమ్మ్మ వెన్నంటి ప్రోత్సహిస్తుంది. కింద పేర్కొన్న నియమాలు పాటిస్తూ, మీ ఆలోచనలు మాకు ఈ మెయిల్ ద్వారా tampatrika@tamaryland.org కు పంపించండి....తెలుగు భాష ఉన్నతికి తోడ్పడండి.

1) అమెరికాలో తెలుగు ప్రజల రోజు వారీ జీవితంలో ప్రతిబింబించే సమస్యలను స్పృశిస్తూ, వాటికి మీకు తోచిన పరిష్కారాలు సూచిస్తూ ఉండేవీ, చక్కటి తెలుగు హాస్యంతో కూడినవి, తెలుగు మహనీయుల జీవిత చరిత్రల గురించినవి, తెలుగు భాష ఉన్నతిని కోరుతూ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రొత్సాహం అందించేలా ఉండే వాటికి ప్రాధాన్యత ఇవ్వబడును.

2) మీరు వ్రాసే విషయాలు ఎవరికీ ఇబ్బంది కలిగించకూడదు. అందరి మనోభావాలను గౌరవించేలా వుండాలి. ఏ కులాలను, మతాలను కించపరిచేలా ఉండకూడదు.

3) మీరు మాకు పంపే ఆర్టికల్స్ మీ సొంతం అని హామీ పత్రం జతపరచాలి. ఇతరుల నుంచి స్ఫూర్తి పొంది వ్రాసే వాటికి references ఇవ్వాలి.

4) మీరు వ్రాసేవి తెలుగులో ఉంటే మంచిది. తెలుగు టైపింగ్ కొరకు www.lekhini.org లేదా మరే ఇతర online టైప్ రైటర్ సదుపాయం ఉపయోగించుకోండి. చేతి వ్రాతతో పంపే వారు చక్కటి దస్తూరితో వ్రాసి స్కాన్ చేసి పంపగలరని మనవి.

5) TAM పత్రిక ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి తారీఖున వెలువడుతుంది. మీ అమూల్యమయిన ఆర్టికల్స్/కథలు/కవితలు మాకు 15 రోజుల ముందుగా అందేట్లు చూడండి.

6) మీ ఆర్టికల్స్ ప్రచురణకు స్వీకరించబడితే మీకు ఈ మెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది.

7) ప్రచురణ తుది నిర్ణయం సంపాదకులదే. ఏ కారణం చేతనయినా మీరు పంపిన ఆర్టికల్స్/కథలు/కవితలు మీరు కోరుకున్న సంచికలో మేము ప్రచురించలేకపోయిన ఎడల, తదుపరి సంచికలో ప్రచురించే ప్రయత్నం చేస్తాము.

ఈ మెయిల్: tampatrika@tamaryland.org

TAM పత్రిక వెలువడు నెలలు (January, April, July, October)

**తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్**

మేరీలాండ్ తెలుగు సంఘం TAM TELUGU ASSOCIATION OF MARYLAND